

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 4, మే 2026 | 16 పేజీలు




2లో

# నిఘా నీడలో నేరాలు..!

- పిఎంజే జ్యూవెలరీలో భారీ దోపిడీ
- నగరం నడిబొడ్డున సాయుధ దోపిడీ
- కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘటన
- రాత్రి నాఖాబందీ... ఉదయం చోరీ





కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: కరీంనగర్ నడిబొడ్డున నగల దుకాణంలో జరిగిన భారీ దోపిడీ ఘటన కరీంనగర్ వాసులను ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటన పోలీస్ శాఖ వైఫల్యాలను ఎత్తిచూపుతోందని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిందితులు సుదీర్ఘకాలం రెక్కీ నిర్వహించకుండా ఇంత పెద్ద దోపిడీకి పాల్పడటం సాధ్యం కాదని, మరి ఆ దిశగా నిఘా వర్గాలు ఎందుకు విఫలమయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..

2లో

# సింగరేణిలో సమ్మె సైరన్ ?

- గోదావరిఖనిలో కీలక సమావేశం
- కార్మిక సంఘాల ఐక్యత సమ్మె దిశగా కార్యాచరణ
- యాజమాన్యంపై ఒత్తిడి పెంపు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సంస్థలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం కార్మిక సంఘాలు సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యం లో గోదావరిఖనిలో నిర్వహించిన కీలక సమావేశం కార్మిక వర్గాల్లో చర్చనీయాంశమైంది. బొగ్గు ఉత్పత్తిలో దేశానికి కీలకంగా నిలిచే సింగరేణిలో ఇటీవలి కాలంలో కార్మికుల సమస్యలు పెరుగుతు న్నాయని, వాటిని వెంటనే పరిష్కరించ కపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవని సంఘాల నాయకులు హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న నేతలు ప్రభుత్వానికి, యాజమాన్యానికి తమ డిమాండ్లను స్పష్టంగా తెలియజేస్తూ సమ్మె దిశగా అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లాలో సాగుతున్న గ్యాస్ చీకటి దందా ఇప్పుడు ఒక బహిరంగ రహస్యం. కానీ, ఈ అక్రమ సామ్రాజ్యాన్ని శాసిస్తున్నది ఎవరు? సామాన్యుడికి దక్కాల్సిన సబ్సిడీ సిలిండర్లను హోటళ్ల పాలు చేస్తున్న సూత్రధారులు ఎవరు? వార్త జాతీయ దినపత్రికలో కోడై కూస్తున్నా, బాధితులు మొత్తుకుంటున్నా.. సివిల్ సప్లై అధికారులు నోటికి పడిన తాళం వెనుక ఉన్న అసలు కారణమేంటి?




# రాజకీయ అండదండలా ?

- లేక అధికారుల వాటాలా?
- పెద్దపల్లి గ్యాస్ దందాపై
- గళం విప్పని యంత్రాంగం..
- అక్రమార్కులకు అభయహస్తం ఎవరిది?

2లో



# అరచేతిలో సైబర్ నేరగాళ్లు!

- వాట్సాప్ లో ఏపీకే ఫైల్ గురి! .. హ్యాక్ అవుతున్న ఫోన్లు
- ఆర్టీవో చలానా పేరుతో పిడిఎఫ్ ఫైల్
- టచ్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతికే

2లో



# సింగరేణిలో సమ్మె సైరన్ ?

మొదటిపేజీ తరువాయి

## సమావేశం ప్రాధాన్యత

సంతరించుకోవడానికి ముఖ్య కారణం వివిధ కార్మిక సంఘాల నాయకులు ఒకే వేదికపైకి రావడమే. గతంలో వేర్వేరు విధానాల్లో పోరాటాలు సాగించిన సంఘాలు ఇప్పుడు ఐక్యంగా ముందుకు రావాలని నిర్ణయించుకోవడం కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఐఎన్టీయూసీ , ఏఐటీయూసీ ,సిటియు ,హెచ్ఎంఎస్ వంటి ప్రధాన సంఘాల ప్రతినిధులు పాల్గొని సమస్యలపై సమగ్ర చర్చలు జరిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో ఐక్యతే ప్రధాన ఆయుధమని, విభజనతో ప్రయోజనం లేదని నాయకులు స్పష్టం చేశారు. సమావేశంలో కార్మికుల ప్రధాన డిమాండ్లపై విస్తృతంగా చర్చ జరిగింది. వేతనాల పెంపు, సేవా నియమాలలో స్పష్టత, భద్రతా ప్రమాణాల మెరుగుదల, పని గంటల నియంత్రణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. బొగ్గు గనుల్లో పని చేసే కార్మికుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంఘాలు డిమాండ్ చేశాయి.ప్రమాదాలు జరుగుతున్న సందర్భాలు పెరుగుతున్నాయని, తగిన భద్రతా చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించవచ్చని హెచ్చరించారు. అలాగే కొత్త నియామకాలు చేపట్టడం, ఖాళీలను భర్తీ చేయడం, కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయడం వంటి అంశాలు కూడా సమావేశంలో ప్రస్తావనకు వచ్చాయి. కాంట్రాక్ట్ కార్మికులు తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేస్తున్నారని, వారికి సమాన వేతనం కల్పించాలని సంఘాలు డిమాండ్ చేశాయి. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సమ్మె దిశగా కార్యాచరణ ప్రణాళికను కూడా ఈ సమావేశంలో చర్చించారు. మొదట దశలవారీగా నిరసనలు, ధర్నాలు, గేట్ మీటింగ్స్ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల ద్వారా కార్మికుల సమస్యలను ప్రజలకు, ప్రభుత్వానికి తెలియజేసి ఒత్తిడి తీసుకురావాలని యోచిస్తున్నారు. ఈ చర్యల తర్వాత కూడా సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెకు దిగాలని తుది నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. సమ్మె తేదీపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉందని సంఘాల వర్గాలు పేర్కొంటున్నాయి. సింగరేణి సంస్థలో సమ్మె జరిగితే బొగ్గు ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గులో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో సమ్మె జరిగితే విద్యుత్ ఉత్పత్తిపై కూడా ప్రభావం చూపే అవకాశముంది. దీనివల్ల పరిశ్రమలు, వ్యవసాయం, గృహ వినియోగం వంటి రంగాలు ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. కార్మిక సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి పెంచే దిశగా కదులుతున్నాయి. సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోకపోతే తీవ్ర ఆందోళనలు తప్పవని హెచ్చరిస్తున్నాయి. కార్మికుల సహనం కోల్పోయే పరిస్థితి వచ్చిందని, ఇక ఆలస్యం చేస్తే పరిస్థితి అదుపు తప్పే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే, కార్మికుల్లో ఆందోళన వాతావరణం నెలకొంది. తమ సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయో అన్న అనిశ్చితి నెలకొంది. ఒకవైపు సంఘాల పిలుపుతో సమ్మెకు సిద్ధమవుతుండగా, మరోవైపు యాజమాన్యం స్పందన కోసం ఎదురుచూస్తున్నారు. పరిస్థితి ఎలా మారుతుందో అన్న దానిపై అందరిలో ఆసక్తి నెలకొంది. మొత్తానికి సింగరేణిలో పరిస్థితి ఉద్రిక్తంగా మారుతున్న నేపథ్యంలో రానున్న రోజులు కీలకంగా మారనున్నాయి. యాజమాన్యం, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరిస్తే సమ్మెను నివారించే అవకాశం ఉంది. లేదంటే కార్మిక సంఘాలు ప్రకటించే తదుపరి చర్యలు పరిస్థితిని మరింత క్లిష్టం చేసే అవకాశముంది.

# నిషా నీడలో నేరాలు...!

మొదటిపేజీ తరువాయి

## రాత్రి నాఖాబంది...ఉదయం చోరీ :

జిల్లా ప్రధాన న్యాయస్థానం పక్కన వీధిలో ఉన్న నగల దుకాణంలో సాయుధులైన ఐదుగురు దుండగులు ఆయుధాలు చేతపట్టి అడ్డువచ్చిన వారిపై కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం సుమారు 10:30గంటల సమయంలో జరిగిన ఈ ఘటన సంచలనం సృష్టిస్తుంది. నిరంతర నిషా రెండు రోజులుగా నాఖాబంది నిర్వహిస్తున్న పోలీసులకు సవాల్ విసురుతూ జిల్లా కేంద్రంలో దోపిడీకి పాల్పడటం ఒక్కసారిగా భయాందోళనకు గురి చేసింది. సరిగ్గా దుకాణం తెరిచిన కొద్దిసేపటికే ఐదుగురు దుండగులు లోపలికి ప్రవేశించి కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది.అప్పటికి దుకాణంలో కొంతమంది సిబ్బంది మాత్రమే వచ్చినట్లు సమాచారం.వచ్చి రాగానే కాల్పులు జరగడంతో జువెలరీ షాప్ సిబ్బంది భయంతో పరుగులు తీశారు. బంగారు గొలుసు కావాలని ఖరీదు చేసేందుకు మొదట కొంతమంది లోపలికి వచ్చిన తర్వాత,మరో ఇద్దరు గన్స్ తో వచ్చి కాల్పులు జరిపినట్లు సిబ్బంది తెలిపారు.దుకాణం తెరవగానే లాకర్ లో ఉన్న నగలను డిస్ ప్లేలో సర్దుతుండగా ఈ ఘటన జరిగినట్లు సిబ్బంది చెప్తున్నారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సుమారు కిలో కు పైగా బంగారు నగలను ఎత్తుకెళ్లినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. దుండగులు జరిపిన కాల్పుల్లో నలుగురికి గాయాలయ్యాయని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని ప్రాణాపాయం ఏమి లేదని కమిషనర్ తెలిపారు.గాయపడిన వారిలో కమల్,ముస్తాక్ ,రాజేష్,మధుకర్ ఉన్నట్లు చెప్పారు.. దుండగులలో నలుగురు మాత్రం మాస్క్ ధరించలేదని,ఒక్కరు మాస్క్ ధరించి ద్విచక్ర వాహనాలపై కోర్టు వెనకాల ఉన్న వీధి మార్గంలో పారిపోయినట్లు లభించిన ఆధారాల మేరకు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు చెప్తున్నారు.ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.తెలంగాణ మల్టీజోన్1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు.

## 120 కోట్ల నిఘా ఎవరి కోసం..?

స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా సుమారు రూ. 120 కోట్లు వెచ్చించి నగరం అంతటా సీసీ కెమెరాలు,కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేశారు. అయితే భద్రతా పర్యవేక్షణ, కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీస్ పరిధిలో కాకుండా కార్పొరేషన్ కార్యాలయంలో ఉండటం, సరైన పర్యవేక్షణ లేకపోవడం ప్రధాన లోపంగా కనిపిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలానాలు పంపడంలో చూపిస్తున్న ఉత్సాహం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడంలో చూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఏడాది గడిచినా అనేక చోట్ల ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయడం లేదని, కెమెరాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## అంతరాష్ట్ర ముఠా పనేనా...!

అత్యంత రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై, పట్టపగలే ఇంతటి సాహసోపేతమైన దోపిడీకి పాల్పడటం చూస్తుంటే, ఇది అంతర్రాష్ట్ర ముఠా పని కావచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలాన్ని ఐజి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఏది ఏమైనా సాధ్యమైనంత త్వరగా దోపిడీ దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు...

## రక్షకుల జాడేది...?

శనివారం సాయంత్రం నగరంలో మొదలైన నాఖాబంది ఆదివారం ఉదయం 1 గంట వరకు జరిగినట్లు తెలుస్తుంది. ఆదివారం నీట్ పరీక్ష సందర్భంగా రక్షణ నిమిత్తం నగరం మొత్తం పోలీసులు అధీనంలోకి తీసుకున్నారు. దాదాపు 700 పైగా నిఘా నేత్రాల నీడలో నగరం ప్రశాంతంగా ఉన్నట్లు నిరంతరం పోలీసులు, నాయకులు చెపుతున్న మాటల వెనక ఉన్న నిజాయితీపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు రక్షక భటుల నిఘా అధికంగా ఉండే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కార్యాలయం పక్కనే దుండగులు తుపాకులతో దోపిడీకి పాల్పడటం విస్మయం కలిగిస్తుంది. దోపిడి మొదలవడానికి కేవలం దాదాపు 15 నిమిషాల ముందు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి చుట్టుప్రక్కల ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు సమాచారం. నాయకుల పర్యటన సమయంలో చేసిన రక్షణ చర్యల్లో కనీస అనుమానాలు కూడా రక్షక భటులకు రాలేదా అని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## సివిల్ సెటిల్మెంట్లపై ఆరోపణలు..

శాంతిభద్రతల పరిరక్షణ కంటే కొందరు అధికారులు సివిల్ వివాదాల పరిష్కారం (సెటిల్మెంట్లు) పైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారనే ఆరోపణలు పోలీస్ శాఖ ప్రతిష్టను మసకబారుస్తున్నాయనే చర్చ కొనసాగుతుంది.జిల్లా కేంద్రంలోనే ఏళ్ల తరబడి పాతుకుపోయిన కొందరు అధికారులు స్థానిక పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని విశ్వసనీయ సమాచారం. శాంతిభద్రతలను గాలికి వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి, వ్యవస్థను ప్రక్షాళన చేసి,ప్రజలకి,వారి ఆస్తిపాస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి..

## షెల్టర్ ఇచ్చింది ఎవరు...?

నగరం మొత్తం నాఖాబంది నిర్వహిస్తున్న సమయంలో దోపిడీకి పాల్పడిన వ్యక్తులు బయట తిరిగితే కనీసం అనుమానంతో పోలీసులు పట్టుకునేవారని తెలుస్తుంది. అంతరాష్ట్ర ముఠా దోపిడీకి పాల్పడినట్లు తెలుస్తున్న సమయంలో వారికి షెల్టర్ సమకూర్చిన వ్యక్తులు ఎవరు అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఆదివారం రాత్రి 9 గంటలకు ఉన్న సమాచారం ప్రకారం కరీంనగర్ నుండి రామడుగు దాటి జగిత్యాల జిల్లా వైపుకు వెళ్లినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ప్రధాన రహదారుల వెంట వేగంగా వెళ్లే అవకాశం ఉన్నా, సీసీ కెమెరాలు ఎక్కువగా లేని ప్రాంతం నుండి వెళుతుండడంతో సుదీర్ఘ కాలం రెక్కీ నిర్వహించారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో రెక్కీ నిర్వహించే సమయంలో దుండగులు ఉండేందుకు షెల్టర్ సమకూర్చిన వ్యక్తులు ఎవరు, ఎక్కడ షెల్టర్ సమకూర్చారు అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఇన్స్యూరెన్స్ కోణం...!

దోపిడీ కోసం వచ్చిన దుండగులు, దోపిడీ చేసిన తీరు విస్మయం కలిగిస్తుంది. సరైన సమయంలో నగల దుకాణంలోకి చొచ్చుకువెళ్ళిన విధానం దుండగులు నిర్వహించిన రెక్కీకి పరాకాష్టగా నిలుస్తుంది. అయితే సదరు నగల దుకాణం లాస్ లో ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్స్యూరెన్స్ కోసం ఏమైనా దోపిడీ జరిగిందా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. ఏది ఏమైనా నిఘా నేత్రాల నీడలో పదిలంగా ఉన్న నగరంలో తుపాకుల సంస్కృతి రావడం నగర వాసులను దిగ్భ్రాంతికి గురి చేస్తుంది.

# రాజకీయ అండదండలా ?

## లేక అధికారుల వాటాలా?

## పెద్దపల్లి గ్యాస్ దందాపై గళం విప్పని యంత్రాంగం..

## అక్రమార్కులకు అభయహస్తం ఎవరిది?

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** జిల్లాలో సాగుతున్న గ్యాస్ చీకటి దందా ఇప్పుడు ఒక బహిరంగ రహస్యం. కానీ, ఈ అక్రమ సామ్రాజ్యాన్ని శాసిస్తున్నది ఎవరు? సామాన్యుడికి దక్కాల్సిన సబ్సిడీ సిలిండర్లను హోటళ్ల పాలు చేస్తున్న సూత్రధారులు ఎవరు? వార్త జాతీయ దినపత్రికలో కోడై కూస్తున్నా, బాధితులు మొత్తుకుంటున్నా.. సివిల్ సప్లై అధికారుల నోటికి పడిన 'తాళం' వెనుక ఉన్న అసలు కారణమేంటి?

## పాలకుల నీడలో.. మాఫియా పండగ !

జిల్లాలోని కొన్ని ప్రధాన గ్యాస్ ఏజెన్సీల వెనుక స్థానిక రాజకీయ నేతల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణ లు బలంగా వినిపిస్తున్నాయి. ఓటు వేసిన ప్రజల కష్టాల కంటే, కమీషన్లు ఇచ్చే ఏజెన్సీల ప్రయోజనాలే ముఖ్యమని పాలకులు భావిస్తున్నారా ? దాడులు చేయాలని ఆదేశించాల్సిన నాయకులు మౌనం వహించడం వెనుక 'ఎన్నికల ఫండ్' లెక్కలు ఉన్నాయా? ప్రజాప్రతినిధుల ఒత్తిడి వల్లే అధికారులు తనిఖీలకు వెనకడుగు వేస్తున్నారా?

## అధికారుల వాటా.. సామాన్యుడికి వాత !

క్షేత్రస్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని తెలిసినా, ఆధారాలతో సహా వార్తలు వస్తున్నా సివిల్ సప్లై అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే.. "మామూళ్ల మత్తు" ఎంత గాఢంగా ఉందో అర్థమవుతోంది. గ్యాస్ ఏజెన్సీల నుంచి అధికారుల ఇంటికి నెలనెలా భారీగా కవర్లు చేరుతున్నాయనేది బహిరంగ చర్చ. ఎప్పుడైనా ఒత్తిడి పెరిగితే, ఏదో ఒక చిన్న టీ స్టాల్పై దాడి చేసి చేతులు దులుపుకోవడం తప్ప, అసలు సూత్రధారులైన ఏజెన్సీల జోలికి వెళ్లే సాహసం అధికారులు చేయడం లేదు.

## జిల్లా యంత్రాంగంపై వెల్లువెత్తుతున్న ప్రశ్నలు:

హోటళ్లలో, కమర్షియల్ సెంటర్లలో వేల సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లు దర్శనమిస్తుంటే అధికారులకు ఎందుకు కనిపించడం లేదు? ఆన్లైన్ బుకింగ్లను కావాలనే హోల్డ్లో పెట్టి, బ్లాక్ మార్కెట్లో రూ. 3000 కు అమ్ముకుంటుంటే విజిలెన్స్ విభాగం ఏం చేస్తోంది? పెద్దపల్లి జిల్లాలో గ్యాస్ కొరత అనేది కృత్రిమంగా సృష్టించబడిన ఒక 'పెద్ద కుంభకోణం'. ఇందులో రాజకీయ నాయకుల అండ, అధికారుల అవినీతి వాటా కలిసి సామాన్యుడిని బలిపీఠం ఎక్కిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం నిద్ర మేల్కోకపోతే, ప్రజలే స్వచ్ఛందంగా గ్యాస్ ఏజెన్సీలను, అధికారుల కార్యాలయాలను ముట్టడించే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వమా స్పందించు... పేదవాడి వంటింట్లో మంట చల్లార్చు అని సామాన్యుడు వేడుకుంటున్నాడు.

# అరచేతిలో సైబర్ నేరగాళ్లు!

## వాట్సాప్ లో ఏపీకే ఫైల్ గురి!

## హ్యాక్ అవుతున్న ఫోన్లు

## ఆర్టీవో చలానా పేరుతో పిడిఎఫ్ ఫైల్

## టచ్ చేస్తే సైబర్ నేరగాళ్ల చేతికి

**మల్యాల/ప్రభాతవార్త** సైబర్ నేరగాళ్లు సెల్ ఫోన్ లో ఆర్టీవో చలానా పిడిఎఫ్ ఫైల్ తో మొబైల్ వినియోగదారులపై గురి పెట్టి ఎంతోమంది ఫోన్లు హ్యాక్ కావడంతో మొబైల్ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు, రైతు బంధు మంజూరి అయిన రైతులు వివరాలు అంటూ ఏపీకే పిడిఎఫ్ ఫైల్ వాట్సాప్ లలో చెక్కర్లు కొట్టగా అనేకమంది లింక్ ఓపెన్ చేయగానే ఫోన్ హ్యాక్ అయి మోసపోయి బ్యాంకు లో డబ్బులు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి, ఈమధ్య మల్యాల మండలంలో పలువురి సెల్ఫోన్లకు ఆర్టీవో చలానా పేరుతో వాట్సాప్ మెసేజ్ లు కలకలం సృష్టిస్తున్నాయి, అనేకమంది తమకు వాహనాల జరిమానాల చలానా పడిందేమోనని ఫైల్ ఓపెన్ చేయగానే నేరగాళ్ల చేతికి వినియోదారుని సమాచారం అంతా వెళ్లిపోవడమే కాకుండా సంబంధిత వినియోదారుడి కాంటాక్ట్ నెంబర్లకు కూడా ఇదేవిధంగా ఏపీకే ఫైల్ పోస్టులు వెళుతున్నాయి,

ఈ నేపథ్యంలో చాలామంది అవగాహన లేక ఈ ఫైల్ ఓపెన్ చేయడం తదుపరి ఫోన్ హ్యాక్ కావడం వారు వెంటనే గ్రహించలేక పోతున్నారు, వినియోగదారుడు వ్యక్తిగత కూడా కాంటాక్ట్ నెంబర్లకు ఈ ఫైల్ వెళ్లడ వల్ల సైబర్ నేరగాళ్ల ఉచ్చుకు అనేకమంది బలవుతున్నారు, ఏపీకే ఫైల్ పై అవగాహన ఉన్నవారు దాన్ని గమనించి సదరు వినియోగదారునికి చెబితే గాని తన ఫోన్ హ్యాక్ అయిందని గ్రహించలేకపోతున్నారు, దీంతో సైబర్ నేరగాళ్ల విషవలయంలో మొబైల్ వినియోగదారులు చిక్కుతున్నారు, తమ ఫోన్ హ్యాక్ కావడంతో సైబర్ వల నుండి తప్పించుకోవడానికి వెంటనే తన కాంటాక్ట్ నెంబర్లు కు తెలియపరచడానికి "నా నెంబరు ఫోన్ హ్యాక్ అయ్యిందంటూ," స్టేటస్ కూడా పెట్టుకుంటున్నారు, వాట్సాప్ లో, గ్రూపుల్లో వచ్చే ఏపీకే ఫైల్ ఓపెన్ చేయవద్దని అనుమతులు పంపే వాట్సాప్ పోస్టులను స్పందించవద్దని, సైబర్ నేరగాళ్ల విషవలయంలో చిక్కుకోవద్దని, సైబర్ నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ సూచించారు,

# సింగరేణిలో పెండింగ్ సమస్యలపై సమ్మెకు సిద్ధం కావాలి

## ఏఐటియుసి నేతల పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధంగా ఉండాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారు. మే రెండో వారంలో సమ్మె నోటీసు యాజమాన్యానికి ఇవ్వనున్నట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. ఆదివారం గోదావరిఖనిలోని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గత ఏడే-ఎనిమిది నెలలుగా కార్మికుల సమస్యలను యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికల అనంతరం పలువురు ఉన్నతాధికారులు మారినా, సమస్యల పరిష్కారంలో పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. గతంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకున్న అంశాలను అమలు చేయకపోవడమే కాకుండా, మెడికల్ బోర్డు నిర్వహణలోనూ నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. దీంతో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మారుపేర్లు, విజిలెన్స్ కేసులకు చెందిన కార్మికుల ఆధారితులకు ఉద్యోగాలు ఇవ్వడంలో యాజమాన్యం జాప్యం చేస్తోందని ఆరోపించారు. లీగల్ అభిప్రాయం కోసం పంపిన ఫైళ్లు ఏడాది గడిచినా పరిష్కారం కాకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇతరంగా మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్ సమస్యల పరిష్కారం, సొంత ఇంటి పథకం అమలు, పెర్క్స్‌పై ఆదాయపన్ను యాజమాన్యమే భరించడం, కొత్త గనుల ప్రారంభం, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.51 వేల కోట్ల బకాయిల విడుదల, డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం కల్పించాలనే డిమాండ్లను ఉంచారు. మే మొదటి వారంలోగా ఈ అంశాలపై యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్చించి పరిష్కారం చూపాలని, లేకుంటే మే రెండో వారంలో సమ్మె నోటీసు ఇచ్చి, ఇతర కార్మిక సంఘాలతో చర్చించి సమ్మె తేదీ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, బ్రాంచి కోశాధికారి ఎస్. వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీలకుంటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మొక్కజొన్న పంట దగ్ధం

ఓదెల, ప్రభాతవార్త:



మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో తీవ్ర గాలులు విచ్చడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదానికి ఆహుతి కావడంతో రైతులకు గుండె కోత మిగిలిచిన సంఘటన ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం గ్రామానికి చెందిన కౌలు రైతు ఎండి ఖాజా హుస్సేన్ తన రెండు ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న పంట పూర్తిగా మంటల్లో దగ్ధమైంది ఈ ఘటనలో ఆయనకు సుమారు రూ.1.60 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. అదే గ్రామానికి చెందిన మరో రైతు బజార్ తిరుపతి తన ఒక ఎకరంలో వేసిన మొక్కజొన్న పంట కూడా అగ్నికి ఆహుతై రూ.80 వేల వరకు నష్టం సంభవించిందని పంట నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు తీవ్రగాలులు వీచడంతో విద్యుత్తు తీగలు తగిలి మిరుగులు పడి అకస్మాత్తుగా చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించడంతో రైతులు, గ్రామస్తులు కలిసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కళ్లముందే పంట కాలిపోవడంతో బాధిత రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇప్పటికే అప్పులతో వ్యవసాయం సాగిస్తున్నామని, ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు దగ్ధమైన మొక్కజొన్న పంటను పరిశీలించిన మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ కౌలు రైతులను ఓదార్చారు ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ తీవ్ర గాలులు వీచడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మొక్కజొన్న పేరడీ తీవ్రంగా దగ్ధమై నష్టపోయారని విద్యుత్ శాఖ వారు ఇన్సూరెన్స్ కింద ఎకరానికి లక్ష రూపాయల నష్టపరిహారం అందజేయాలని అన్నారు అలాగే వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని తోటి రైతులు గ్రామస్తులు కోరారు

# కరీంనగర్‌లో బంగారం చోరీ

## పొత్కపల్లి పోలీసుల తనిఖీలు

ఓదెల, ప్రభాతవార్త :



కరీంనగర్‌లో జరిగిన పీఎంజే జువెల్లరీ దుకాణ చోరీ ఘటన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు చోరీ నిందితుల ఫోటోలను విడుదల చేసిన పోలీసులు, వారి ఆచూకీపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు సీసీటీవీ ఫుటేజీలో కనిపించిన అనుమానితులను గుర్తించిన వారు వెంటనే డయల్ 100 లేదా 8712670744, 8712670745 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ ఘటనతో పెద్దపల్లి జిల్లా సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేశారు తనిఖీలు భాగంగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి గుంపుల గ్రామ రామభద్ర వంతెన వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. దొంగతనం ఘటనపై ఎవరికి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని గ్రామాల్లో కూడా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వేసవి కాలంలో భద్రతపై మరింత జాగ్రత్తలు పాటించాలని ప్రజలను అప్రమత్తం చేశారు.

# బండపల్లిలో ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు మృతి

## కాంగ్రెస్ కండువాతో నివాళులు

చందుర్తి / ప్రభాతవార్త :



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నాడి వినోద (55) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది, వినోద గత రెండు నెలల నుండి షుగర్ తో బాధపడుతూ కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందారు, పరిస్థితి విషమంగా మారడంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందారు, వినోద వైద్య చికిత్స కోసం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 2,50,000 ఎల్‌ఓసి మంజూరు చేయించారు, అనారోగ్యంతో బాధపడుతున్న వినోదను 15 రోజుల క్రితం ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పారు, తాను చనిపోతే తన శవం పై కాంగ్రెస్ కండువా కప్పాలని ఎమ్మెల్యేను వేడుకుంది, ఆదివారం మృతి చెందిన వినోద భౌతిక గాయంపై గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏనుగుల లచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీమున్నూ పద్మ మల్లారెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి నివాళులర్పించారు, అన్నాడి వినోద 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తుంది, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ కోసం గ్రామంలో పనిచేశారు, వినోద మృతి పట్ల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు, వినోద అంతిమయాత్రలో నాయకులు లింగంపల్లి బాబు, ఎండి అజీమ్, అన్వర్, రాజిరెడ్డి, లక్ష్మారెడ్డి, తీపి రెడ్డి కరుణాకర్ రెడ్డి, తిపిరెడ్డి మనోహర్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పంగిడిపల్లి శివారులో భారీ అగ్నిప్రమాదం

- -40 ఎకరాల పంట దగ్ధం
- -రూ.20 లక్షల పంట నష్టం
- -కన్నీరుమున్నీరవుతున్న రైతులు
- -సర్పంచ్ చొరవతో తప్పిన పెను ప్రమాదం

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామ శివారులో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. గుర్తు తెలియని దుండగులు పంట చేలకు నిప్పు పెట్టడంతో క్షణాల్లోనే మంటలు చెలరేగి సుమారు 40 ఎకరాల్లోని మొక్కజొన్న, వరి పంటలను దహించివేశాయి. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పండించిన పంట కళ్లముందే కాలి బూడిదవ్వడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ప్రమాదంలో దాదాపు రూ.20 లక్షల మేర పంట నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిన్నెర రమేష్‌కు చెందిన మూడు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమవ్వగా, చెరిగె రాజేష్‌కు చెందిన మూడు ఎకరాల మొక్కజొన్నతో పాటు స్టార్టర్, మోటారు, విద్యుత్ వైరింగ్ కూడా అగ్నికి ఆహుతయ్యాయి. అదేవిధంగా భూతాల రాజేశ్వరరావు పొలంలోని మోటారు, స్టార్టర్, వైర్లు కాలిపోగా, మోకిడి సాంబయ్య, దుర్గుణాల రమేష్‌తో సహ మరికొందరు రైతుల పంటలు కూడా మంటల్లో బుగ్గిపాలయ్యాయి. చేతికందే దశలో ఉన్న పంట ఒక్కసారిగా కనుమరుగవ్వడంతో బాధిత కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. అయితే ప్రమాదం గురించి తెలియగానే పంగిడిపల్లి సర్పంచ్ వలిగే కళ్యాణి యుగంధర్ వెంటనే అప్రమత్తమయ్యారు. హుటాహుటిన ఫైర్ ఇంజన్లను రప్పించి మంటలను అదుపు చేయించడంతో పక్క పొలాలకు నిప్పు అంటుకోకుండా నివారించగలిగారు. సర్పంచ్ సకాలంలో స్పందించకపోయి ఉంటే నష్టం మరెన్నో రెట్లు పెరిగేదని గ్రామస్తులు చెబుతున్నారు. తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, పంట నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు. కావాలనే ఎవరో పంటలకు నిప్పు పెట్టారని ఆరోపిస్తున్న రైతులు, నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీ సొసైటీ పరిధిలోని సింగిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ధోనికేటి శ్రీనివాస్ గౌడ్ అనే గీతా కార్మికునికి తాటి చెట్టుపై నుండి ప్రమాదవశాత్తు పడి తీవ్ర గాయాలయ్యాయి. శ్రీనివాస్ గౌడ్ గీతా వృత్తి చేసుకొని జీవనం కొనసాగి స్తున్నాడు. రోజువారి లాగానే ఆదివారం తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కింద పడడంతో చెయ్యి విరిగి తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు గమనించి శ్రీనివాస్ గౌడ్‌ను చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికున్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని మాజీ ఎంపీటీసీ ఏలువాక ఓదెలు పటేల్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోడేటి శ్రీనివాస్ గౌడ్, వార్డ్ మెంబర్ చింతల చంద్రయ్య గౌడ్, గట్టు శ్యామ్ గౌడ్ సంఘం నాయకులు గ్రామస్తులు కోరుతున్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఉదయం విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో కోరుట్ల పట్టణంలోని హాజీపూర్ కు చెందిన వావిలాల నవీన్ (28) మున్సిపల్ కార్మికుడు కోరుట్ల శివారులో గల వాగులో కరెంటు వైర్ తో చేపలు పట్టుతుండగా ప్రమాదవశాత్తు కరెంటు తగిలి చనిపోయినాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు .

# దళిత భాంధవుడు శ్రీధర్ బాబు

## డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య

**కాటారం, మే 3, ప్రభాతవార్త**



మంథని నియోజకవర్గంలోని దళిత వాడల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ నిర్మాణాలపై 15 కోట్ల సిఆర్ఆర్ఎస్సి కాంపోనెంట్ నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జయశంకర్ జిల్లా డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య తెలిపారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో పత్రికా ప్రకటన ద్వారా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మంత్రి శ్రీధర్ బాబు కోట్లాది రూపాలు వెచ్చిస్తున్నారనడానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. దళితుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుకి ఎస్సీ ఉపకులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాబోవు ఎన్నికల్లో దళితులంతా ప్రజాపాలనకు జై కొట్టాలని అన్నారు. స్థానిక నాయకత్వం,ఇంజనిరింగ్ అధికార యంత్రాంగం వర్షాకాలం వచ్చేలోగా త్వరితగతిన పనులు పూర్తి చేసెల చూడాలని కోరారు.

# మానవత్వాన్ని చాటిన నేతకాని సేవ ఫౌండేషన్ సేవలు

## సేవ స్ఫూర్తితో ముందుకు వెళ్తున్న ఫౌండేషన్

**కాటారం, మే 3, ప్రభుతవార్త**





కాటారం మండలకేంద్రంలో నేతకాని సేవ ఫౌండేషన్ మరోసారి తన సేవా స్ఫూర్తిని చాటుకుంది. గంటగూడెంకు చెందిన గాలి లక్ష్మి (48) గుండె సంబంధిత వ్యాధితో వరంగల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందడం కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ నేపథ్యంలో ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో నేతకాని సేవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని కుటుంబానికి అండగా నిలిచారు. రైస్ బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించి మానవతా విలువలను ప్రతిబింబించారు.అదేవిధంగా రేగులగూడెం పంచాయతీ పరిధిలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన పాలరాపు సుమన శ్రీ దశదిన కర్మలో కూడా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. బాధలో ఉన్న కుటుంబాన్ని పరామర్శిస్తూ రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు అందించి సహానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో నేతకాని సేవ ఫౌండేషన్ ఫౌండర్ కమ్మురి అశోక్, కోఫౌండర్ గంట దేవదాస్, సభ్యులు గాలి సదువలి, దుర్గం సాగర్ బాబునేత, బిరెల్లి మహేష్, దుర్గం సాగర్, కొండా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లపల్లి కి సి ఆర్ ఆర్ నుండి 30 లక్షలు మంజూరు

## మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్

**మల్హర్ రావు, మే 3, ప్రభాతవార్త**



మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సి ఆర్ ఆర్ నిధుల నుండి 30 లక్షల రూపాయలు మంజూరు పట్ల గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఎడ్లపల్లి గ్రామఅభివృద్ధి కోసం నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు లకు గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేటి నుండి రైతు వారం కార్యక్రమం

## జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపూరావు

**భూపాలపల్లి టౌన్ , మే 3, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలోని రైతు వేదికలలో 4వ తేదీ సోమవారం నుండి 9 వ తేదీ శనివారం వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి జే. బాపురావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వారం కార్యక్రమంలో భాగంగా ప్రతి రోజు ఒక అంశంపై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. 4వ తేదీ సోమవారం రోజున నేల ఆరోగ్య పరీక్షలు, ఎరువుల యాజమాన్యం మరియు ప్రకృతి వ్యవసాయం, 5 న ఉద్యాన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ, ప్రత్యామ్నాయ పంటలు 6 న పంట రుణాలు, సహకార సంఘాలు, ఎఫ్ పి ఓ ల ద్వారా రైతులకు అందుతున్న సేవలు, మార్కెటింగ్ అవకాశాలు, 7 న వ్యవసాయ యంత్రాలు, సౌర విద్యుత్ కేంద్రాలు, వ్యవసాయ యాంత్రికరణ, 8 న పాడి పరిశ్రమ, పశు అభివృద్ధి , పశు సంరక్షణ, చేపల అధిక ఉత్పత్తికి చర్యలు 9 న సన్న రకం ధాన్యం సాగుపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయని డి ఏ ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# మిస్సింగ్ కేసు విషాదాంతం...!

## ఎలికేశ్వరం శివారులో యువకుడి మృతదేహం లభ్యం





**మహదేవపూర్, మే 3, ప్రభాతవార్త**

రెండు రోజులుగా కనిపించకుండా పోయిన మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన యువకుడు శనిగరం శ్రీకాంత్ (22) శవమై కనిపించడం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బొమ్మాపూర్ గ్రామానికి చెందిన శనిగరం సాంబం కుమారుడైన శ్రీకాంత్, ఈ నెల 1వ తేదీ (శుక్రవారం) సాయంత్రం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. యువకుడి కోసం గాలించిన కుటుంబ సభ్యులు, ఎక్కడా ఆచూకీ లభించకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసిన మహదేవపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, ఆదివారం ఉదయం ఎలికేశ్వరం గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని పరిశీలించగా అది కనిపించకుండా పోయిన శ్రీకాంత్‌దేనని గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. శ్రీకాంత్ మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో దర్యాప్తును ముమ్మరం చేశారు. చేతికి అందిన కొడుకు విగతజీవిగా పడి ఉండటంతో బొమ్మాపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# వల్లెంకుంట అభివృద్ధికి రూ. 10 లక్షల నిధుల మంజూరు...!

## మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఉపసర్పంచ్ కటకం స్వప్న నరేష్

**మలహర్ రావు, మే 3, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం వల్లెంకుంట గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో మరో అడుగు ముందుకు వేసింది. గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం సీఆర్ఆర్ (ఎస్సీ కంపొనెంట్ ) కింద రూ. 10 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో గ్రామంలోని ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన, సిమెంట్ రోడ్లు లేదా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడనుందన్నారు. గ్రామ అవసరాలను గుర్తించి, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంలో చొరవ చూపిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామాత్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, అలాగే అభివృద్ధి పనులను పర్యవేక్షి స్తూ నిధుల విడుదలకు సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబుకి వల్లెంకుంట గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఉపసర్పంచ్ కటకం స్వప్న నరేష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధియే ధ్యేయంగా మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ 10 లక్షల నిధులతో గ్రామంలోని పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని, నిధుల కేటాయింపు పట్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు అని పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త

# పది ఫలితాల్లో కోరుట్ల పట్టణ ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి అభినందన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని సాయిరాంపూర కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను చూపారు. కట్కం ప్రణవి 585 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానాన్ని సాధించారు . ఈ సందర్భంగా కోరుట్ల మండల విద్యాశాఖ అధికారి గంగుల నరేష్ విద్యార్థిని ప్రణవి ని శాలువాతో సన్మానించి అభినందించారు. 100!! ఉత్తీర్ణత తోపాటు 77 మంది విద్యార్థులకు గాను 52 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. పాఠశాల ప్రిన్సిపల్ రేణుక మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల ఇంటిగ్రేటెడ్ కరికులం, 10వ తరగతి రివిజన్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ శ్రీధర్, ఎజీఎం రాజు, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రవీణ్, అకాడమిక్ డీన్ రాజశేఖర్, సి బ్యాచ్ ఇంచార్జ్ అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# దుబాయ్ లో కోరుట్ల వాసి గుండె పోటు తో మృతి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని టీసీ కాలనీ (అల్లమయ్య గుట్ట) ప్రాంతంలో నివాసం ఉంటున్న పోతారం గ్రామానికి చెందిన వాసాల రవి సోమవారం దుబాయి దేశంలో గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. దుబాయ్ లోని సీఆర్సీ కంపెనీ లో బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ లేబర్ గా పని చేస్తున్న మృతుడు వాసాల రవి ఆదివారం రాత్రి పడుకొని సోమవారం నిద్ర లేవకపోవడం తో డ్యూటీకి వెళ్లేందుకు సిద్ధమైన సహచరులు గమనించి క్యాంప్ సెక్యూరిటీ వారికి సమాచారం అందించగా వారు ఆసుపత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. దుబాయ్ లో మృతిచెందిన వాసాల రవి మృతదేహాన్ని భారతదేశానికి తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల అందజేత

**మహాముత్తారం, మే 3, ప్రభాతవార్త**



మండలంలోని వజినేపల్లి మరియు పోలారం గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లను గత పది రోజుల క్రితం వేరువేరు కారణాలవల్ల వారి వద్ద నుండి కోల్పోవడం జరిగినదని, ఇట్టి విషయమై మహాముత్తారం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా అట్టి మొబైల్ ఫోన్ లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితులకు ఫోన్లను రికవరీ చేసి ఆదివారం వారిని పోలీస్ స్టేషన్ కు పిలిపించి అప్పగించడం జరిగినదని ఎస్సై మహేందర్ కుమార్ తెలిపారు. మండలంలో ఎవరైనా ఏ కారణం చేతనైనా వారి మొబైల్ ఫోన్ ని కోల్పోయినట్లయితే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లయితే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా అట్టి మొబైల్ ను కనుగొని బాధితులకు అప్పగించడం జరుగుతుందని ఈ సందర్భంగా అడవి ముత్తారం ఎస్సై పి. మహేందర్ కుమార్ తెలియజేశారు.

# ఇక డివిజన్లలోనూ 'ప్రజావాణి' విస్తరణ

**-మారుమూల ప్రజలకు ఊరట**
**-కలెక్టర్ భవేశ్ మిశ్రా**
**-ప్రజల ముంగిటకే 'ప్రజావాణి'**
**-నిర్మల్, భైంసాలో సోమవారం నుంచి కార్యక్రమం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 03, ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని ఇకపై డివిజన్ స్థాయిలో కూడా విస్తరించనున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదివారం ప్రకటించారు. ఇందులో భాగంగా సోమవారం, మే 4 నుంచి నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం, భైంసా సబ్ కలెక్టర్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు అందించడమే ఈ నిర్ణయం లక్ష్యమని కలెక్టర్ తెలిపారు.

**-మారుమూల ప్రజలకు ఊరట**

జిల్లా కేంద్రానికి రాలేని మారుమూల గ్రామాల ప్రజలు తమ సమస్యలను స్థానికంగానే విన్నవించుకునే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. డివిజన్ స్థాయి అధికారులు నేరుగా హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని వివరించారు.

**-ఏ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చు?**

భూ భారతి, భూ వివాదాలు, విద్య, వైద్యం, పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

**-ఆన్‌లైన్‌లో నమోదు, గడువులోగా పరిష్కారం**

అందిన ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఇప్పటికే కొనసాగుతున్న ప్రజావాణితో పాటు ఈ డివిజన్ స్థాయి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణతో అర్జీదారులకు సమయం, వ్యయం ఆదా అవుతుందని, పరిపాలనలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

"సంక్షేమ పథకాల అమలులో సరికొత్త అధ్యాయం
సంజయ్ కుమార్ సారథ్యంలో మండల ప్రగతి

బీర్ పూర్ ప్రభాత వార్త:



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం బీర్‌పూర్ మండల కేంద్రంలో నరుగట్ల రజితమహేష్ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద మంజూరైన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ చీర కానుకను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని కొనియాడారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల ద్వారా లక్షలాది మందికి గూడు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, ఇప్పుడు మళ్ళీ అదే స్ఫూర్తితో అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తున్నామని పేర్కొన్నారు.ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు అనేది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం "పేదల కళ్లలో ఆనందం చూడటమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ గూడు కల్పించే వరకు ప్రభుత్వం విశ్రమించదు."అని తెలిపారు.అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటి కల నిజం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయమని కొనియాడారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని వీడి, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసి పేదలకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిఅధ్యక్షులు గజంగి నందయ్య, కె డి సి సి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు బీర్ పూర్ గ్రామ సర్పంచ హరీష్,ఉప సర్పంచ్ జితేందర్, దేవస్థానం చైర్మన్ చిర్మెని శ్రీనివాస్,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు సుజీన్ సృజన,రంగు లక్ష్మణ్, పూడూరు శ్రీలత రాజ్ కుమార్, చల్లా వినోద లక్ష్మణ్, తోడుసం ఇత్రు, తోట శ్రీనివాస్, బనక సతీష్, పూరుక దివకల్పన రామచందర్, బోడ సాగర్, మసీదు తిరుపతి, నర్సయ్య, కోనపల్లి శేఖర్, మరియు గ్రామ వార్డు సభ్యులు, ప్రజలు మండల స్థాయి నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

## ప్రశాంతంగా నీట్ పరీక్ష

**-పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ హరిత**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 3, ప్రభాతవార్త :



జిల్లాలో నీట్ పరీక్ష ప్రశాంత వాతావరణంలో సాగిందని జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జనకపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన నీట్ పరీక్షకు 316 మంది అభ్యర్థులు హాజరు కావలసి ఉండగా 313 మంది హాజరయ్యారని తెలిపారు. అభ్యర్థులను అడ్మిట్ కార్డుతో పాటు నిబంధనల ప్రకారం ప్రభుత్వ గుర్తింపు గల ఒరిజినల్ ఐడికార్డ్ తో అనుమతించడం జరిగిందని తెలిపారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి వస్తువులను అనుమతించలేదని తెలిపారు. పరీక్ష ప్రారంభం నుండి చివరి వరకు మొత్తం వీడియో రికార్డ్ చేయడం జరిగిందని, పరిక్షా కేంద్రంలో 22 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని, 28 మంది ఇన్విజిలేటర్లు, ఒక పరిశీలకుడు, ఇద్దరు చీఫ్ సూపరింటెండ్స్ విధులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో గంజాయి కేసులో ఇద్దరు అరెస్ట్

***-690 గ్రాముల ఎండు గంజాయి, రెండు మొక్కలు స్వాధీనం***

బెల్లంపల్లి, మే 03, ప్రభాతవార్త:




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 690 గ్రాముల ఎండు గంజాయి, రెండు గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. తాళ్లగురజాల ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, బట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన దాగం రోహిత్ ఇంటిలో గంజాయి నిల్వ ఉన్నదని విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో రోహిత్ ఇంటిలో ఎండు గంజాయి లభించింది. దర్యాప్తులో భాగంగా రోహిత్ మహారాష్ట్ర నుంచి గంజాయి తీసుకువచ్చి, తన స్నేహితుడు జుమ్మిడి రాజశేఖర్‌తో కలిసి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి చుట్టుపక్కల ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి వినియోగదారులకు అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు వెల్లడైంది.అనంతరం రాజశేఖర్ ఇంటిలో కూడా పోలీసులు తనిఖీలు నిర్వహించగా, అక్కడ కూడా ఎండు గంజాయి దొరికింది. ఇంటి వెనుక భాగంలో సోదాలు చేయగా రెండు గంజాయి మొక్కలు కనిపించాయి. మహారాష్ట్ర నుంచి తరలించడకన్నా స్థానికంగా మొక్కలు పెంచితే మరింత లాభం ఉంటుందని భావించి నిందితులు గంజాయి సాగు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నిషేధిత మాదకద్రవ్యాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి ఇద్దరు నిందితులను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, వారికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ రామకృష్ణ వెల్లడించారు.

## కారు,బైక్ ఢీ వ్యక్తి మృతి

**బయ్యారం,ప్రభాతవార్త,మే 3.**మండలంలోని సంతులాల్ పోడు తండాకు చెందిన గుగులోత్ సందీప్ రోడ్డు ప్రమాదంలో ఆదివారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సంతులాల్ పోడు తండ నుండి గంధంపల్లి వెళుతున్న క్రమంలో గంధంపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో సందీప్ తన స్కూటీ మీద వెళ్తున్న క్రమంలో వెనుకనుండి మహబూబాబాద్ నుండి ఇల్లందు వెళుతున్న కారు,టూవీలర్ వాహనాన్ని బలంగా ఢీ కొట్టడంతో సందీప్ కు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృత్యువాత పడినట్లు తెలిపారు.దీనిపై ఎస్ఐ ప్రశాంత్ బాబు వివరణ కోరగా స్కూటీ పై వెళ్తున్న వ్యక్తిని వెనకనే వస్తున్న కారు బలంగా ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కృషిచేస్తా: నాగేందర్

లింగాలఘణపురం, మే 3 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా లింగాలఘణపురం మండలం నవాబుపేటకు చెందిన సీనియర్ నాయకుడు బొల్లంపల్లి నాగేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం అధిష్ఠానం ఉత్తర్వులు జారీచేయడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శిగా నియమితులైన బొల్లంపల్లి నాగేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి తోపాటు సహకరించిన మండలకాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు అప్పజెప్పిన బాధ్యతలు చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ధీమావ్యక్తం చేశారు.

## రైతులు అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

**మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క**

మల్లంపల్లి, ప్రభాతవార్త:

మక్కజొన్న రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని, వారికి అండగా ఉంటామని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఈ మేరకు ఆదివారం మల్లంపల్లి మండల కేంద్రంలో మార్కెట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి సీతక్క, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు . రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గన్ని బ్యాగుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ హయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి రేవంత్ రెడ్డి హయాం వరకు ఎప్పుడూ కూడా రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రూ. 21 వేల కోట్లతో ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కరెంటు లేని టైంలో ఉచిత కరెంట్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకున్నామని,సన్న వడ్లకు బోనస్ అందిస్తున్నామని తెలిపారు. అక్కడక్కడ చిన్న చిన్న సంఘటనలు జరిగితే బీఆర్ఎస్ నాయకులు వాటిని పెద్దగా భూతద్దంలో పెట్టి చూపిస్తున్నారని,మరి వరి వేస్తే ఉరే అని చెప్పినటువంటి విషయాన్ని మర్చిపోయినారా అని ప్రశ్నించారు.రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని,ఎక్కడ కూడా దళారీల ప్రమేయం లేకుండా,తరుగు తీయకుండా చూడాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు.

## కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా గుడి వంశీధర్‌రెడ్డి

**లింగాలఘణపురం, మే 3 ప్రభాతవార్త** :జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా గుడి వంశీధర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈసందర్భంగా గుడి వంశీధర్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడిగా తనను నియమించినందుకు గౌను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మకూరి మహేష్‌కుమార్ గౌడ్, ముఖ్యంగా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి తోపాటు పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

# మోసానికి మారుపేరు

## కాంగ్రెస్, బిజెపి పార్టీలు

బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,

మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్ర,కేంద్ర రాజకీయాల్లో కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వ పార్టీలకు భవిష్యత్తు లేదని,మోసానికి మారు పేరు ఆ పార్టీలు అని,ప్రజలు ఆయా పార్టీలపై నమ్మకం కోల్పోయారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.ఈసందర్బంగా హైదరాబాద్ నుండి ఆదివారం ఆయన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా పాలన పేరుతో కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. అలాగే ఆరు గ్యారెంటీల సంగతి ఏమయిందని నిరుద్యోగ భృతి,విద్యార్థులకు స్కూటీలు,ప్రతి కుటుంబంలోని 18 సంవత్సరాలు నిండిన మహిళా ఆడబిడ్డలకు 2500 రూపాయలు, కల్యాణ లక్ష్మి స్కీములో తులం బంగారం అదనంగా ఇస్తామని చెప్పి అమలు పరచలేదన్నారు. నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఉన్న రేషన్ కార్డులు తీసివేస్తున్నారని, మరోవైపు బిజెపి గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెంచిందని ఆయన బిజెపి పార్టీపై మండిపడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అయ్యాక ఆ పార్టీ అసలు రంగు బయటపడిందని ఎద్దేవా చేశాడు.వంట గ్యాస్ పై ఒకేసారి ధర పెంచి సామాన్యుని నడ్డి విరిచిందని, మోసానికి మారుపేరు బిజెపి పార్టీ అన్నారు. బిజెపి అడ్డగోలుగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుందని ఆయన మండిపడ్డారు.

# ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు



**మల్లాపూర్ ప్రభాతవార్త** కోరుట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని నివసించడానికి సొంత ఇల్లు లేని వారందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుజువ్వడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం చి ట్టాపూర్ లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించుకొని ఈరోజు గృహప్రవేశం చేసిన కుటుంబాలను అభినందించి వారికి నూతన వస్త్రాలను అందజేసి సత్కరించారు .ఈ సందర్భంగా పత్రిక విలే కరులతో మాట్లాడుతూ. నియోజకవర్గంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదని సొంత ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంది రమ్మ ఇల్లు మంజూరుచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజమ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానంద చారి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తపల్లి రాజారెడ్డి రాజేందర్ బ క్కూరి చింతామణి ఆరెళ్ల రాజన్న గౌడ్ ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూస రాజేశ్వర్ బె జ్జరాపు శ్రీనివాస్ గడ్డం లింగారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వం ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

భూదాన్ పోచంపల్లి,మే03, ప్రభాత వార్త:



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు మిల్లర్లు సిండికేట్ గా మారి తేమ పేరుతో రైతులను మోసం చేయడం జరిగింది, రైతుల పండించిన ధాన్యాన్ని క్వింటాల్కు రెండు నుంచి మూడు కిలోల కాంటవేసి రైతులను మోసం చేసినది మళ్లీ అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా మళ్లీ రైతులను మోసం చేయాలని దీని వెంటనే స్థానిక ఎమ్మెల్యే గమనించి రైతులకు న్యాయం చేసి తగిన మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు సుర్కంటి రంగారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి యాదవ్, బిజెపి టౌన్ అధ్యక్షులు దబ్బీకార్ సాహిష్, సీత మానస మణికంఠ, చెరుకు రాము గౌడ్, బడుగు శ్రీకాంత్, రామిడి యాదిరెడ్డి, మద్ది మధుసూదన్ రెడ్డి, పల్లెకాటి బసవయ్య, చిక్క కృష్ణ చంద్రవాస్, గంజి బసవలింగం, కేసారం కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ఎమ్మెల్యే బహిరంగ చర్చకు సిద్ధమా

## కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి



**భువనగిరి రూరల్ మే 3 ప్రభాతవార్త** నెలరోజులుగా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పోసి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే పట్టించుకోకుండా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ మీద స్థానిక ఎమ్మెల్యే కుంభం అనీల్ రెడ్డి అనుచిత వాఖ్యలు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆదివారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి మండలం అనంతరం గ్రామంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్బంగా బిజెపి యాదాద్రి భువనగిరి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి,భువనగిరి మండల శాఖ అధ్యక్షులు బీర్ల సురేష్ రెడ్డి లు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని రెండు నెలలు గడుస్తున్నా ఐకెపి సెంటర్లలో కొనుగోలు ప్రారంభించని మీరు మా రాష్ట్ర అధ్యక్షులపై చేసిన వ్యాఖ్యల పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న హనుమపురం గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సందర్శించి రైతుల తరుపున మాట్లాడితే తప్పేంటి అని ప్రశ్నించారు. అవగాహన రాయిత్యంపై హనుమపురం చౌరస్తాలో చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రైతులకు ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు ఎప్పుడు వస్తారో తెలపాలని కోరారు. లేదంటే బహిరంగ క్షమాపణ కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్ గౌడ్, అనంతరం గ్రామ ఉపసర్పంచ్ వడ్డెబోయిన వెంకటేశం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు మణికంఠ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పడమటి మాణిక్యం రెడ్డి, బబ్బురి శంకర్ గౌడ్, మచ్చ శంకర్, భువనగిరి సిద్దు రెడ్డి, గద్దమీది భాస్కర్, బాలా ఆంజనేయులు, రామకృష్ణ, క్రాంతి కుమార్, కడగంచి కొండల్, ఒరుగంటి సంతోష్, కొత్తపెల్లి బాలకిషన్, గుర్రం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మృతి ఎవరికైనా తీరని లోటు

భువనగిరి రూరల్ మే 3 ప్రభాతవార్త

సీనియర్ జర్నలిస్టు పాక జహంగీర్ తండ్రి పాక కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న గొర్రెల మేకల సహకార యూనియన్ రాష్ట్ర మాజీ చైర్మన్ దూదిమెట్ల రాజేశ్వర్, బాలరాజు యాదవ్ దంపతులు ఆదివారం ఆయనను పరామర్శించి తండ్రి మృతి ఎవరికైనా తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాసాల మల్లేష్ యాదవ్, గౌస్ నగర్ మాజీ ఉపసర్పంచ్ సాయిరెడ్డి పోసిరెడ్డి, గ్రామ పెద్దలు పాశం రామ్ రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, నల్ల మాసు చంద్రమల్లయ్య, చుక్కల వెంకటేష్ యాదవ్, పాక మల్లేష్, పాక నర్సింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సన్మానం

మెట్‌పల్లి డివిజన్ , ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడిగా ధోనికెల నవీన్ నియమితులైన సందర్భంగా ఆదివారం జగిత్యాలలో ఓ కార్యక్రమానికి బీజేపీ శాసన సభ ఫ్లోర్ లీడర్, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ధోనికెల నవీన్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తూ మెట్‌పల్లి పట్టణంలో బీజేపీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ధోనికెల నవీన్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కృషి చేస్తానని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణతో పనిచేస్తూ కార్యకర్తలందరినీ కలుపుకుని ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగ శ్రావణి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ లింబాద్రిని సన్మానించిన నూతన కమిషనర్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



ఇటీవల మెట్‌పల్లి మున్సిపాలిటీకి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిని ఆదివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ డి.శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మెట్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్మన్‌తో సమన్వయంతో పనిచేస్తానని తెలిపారు. పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. చైర్మన్ మైలారపు లింబాద్రి కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, పట్టణాభివృద్ధి కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగుతామన్నారు. మెట్‌పల్లి మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

**-పదవి కాంక్షతోనే విమర్శలా?**

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు పూర్తి మద్దతు**

**-పిసిసి సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిసిసి సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా పేర్కొన్నారు. ఆదివారం జగిత్యాలలో పట్టణం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవన్ రెడ్డి తన విమర్శలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.నలభై మూడు ఏళ్ల రాజకీయ జీవితంలో అనేక పదవులు అనుభవించిన జీవన్ రెడ్డి, కేవలం తనకు పదవి దక్కలేదనే అసహనంతోనే ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ప్రజలు భావిస్తున్నారని ముఖేష్ ఖన్నా అన్నారు. "కాంగ్రెస్ పోవాలి బిఆర్ఎస్ రావాలి" అని ఆయన అనడం అత్యంత బాధాకరమని, ఒక సీనియర్ నాయకుడిగా ఇది ఆయనకు తగదని పేర్కొన్నారు.జగిత్యాల అభివృద్ధి విషయంలో జీవన్ రెడ్డి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు యావర్ రోడ్ విస్తరణ ఎందుకు చేపట్టలేదని, జగిత్యాలకు మంజూరైన జెఎన్టియు కళాశాలను మారుమూల ప్రాంతమైన నాచుపెల్లికి ఎందుకు తరలించారని, అది మీ సొంత భూముల విలువ పెంచుకోవడానికి కాదా అని అన్నారు. అలాగే నర్సింగపూర్లో వందల ఎకరాల భూమి ఉన్నా ఇందిరమ్మ ఇళ్లకు ఎందుకు శంకుస్థాపన చేయలేదని ప్రశ్నించారు.జీవన్ రెడ్డి చుట్టూ ఉన్న "గద్దె బ్యాచ్" సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడుతోందని, ఇటువంటి చర్యలకు భయపడే ప్రసక్తే లేదని



ముఖేష్ ఖన్నా హెచ్చరించారు. తనలాంటి వందల మంది కార్యకర్తలను జీవన్ రెడ్డి తన రాజకీయ జీవితంలో అణచివేశారని, లేనిపోని విషయాల్లో ఇరికించి దూరం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాళేశ్వరాన్ని విమర్శించిన జీవన్ రెడ్డి, నేడు కెసిఆర్ ప్రాజెక్టులను పొగడడం వెనుక అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు.గతంలో తహసీల్ చౌరస్తా వేదికగా రైతు బంధుపై విమర్శలు చేసిన జీవన్ రెడ్డి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పేద రైతులకు సాయం చేస్తుంటే విమర్శించడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ప్రశ్నించే హక్కు ఆయనకు లేదన్నారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ విభాగాలు అండగా ఉంటాయని ముఖేష్ ఖన్నా స్పష్టం చేశారు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, వ్యక్తుల కంటే వ్యవస్థ ముఖ్యమని ఆయన గుర్తు చేశారు.చివరగా, కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోకపోతే రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సుషీల్ కుమార్ సింగ్, కార్యదర్శి భోగ నాగ భూషణం, మైనారిటీ రాష్ట్ర నాయకులు ఖుర్షిద్, పట్టణ అధ్యక్షులు ద్యావనపల్లి రాజేందర్, పార్టీ నాయకులు ఉషకోల గంగాధర్, గట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామంలో ఆదివారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్,20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో జీఎస్టీ వసూళ్లలో తెలంగాణ రాష్ట్రం ద్వితీయ స్థానంలో ఉండి దేశాభివృద్ధికి తోడ్పడుతున్నప్పటికీ,నిధుల మంజూరులో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై వివక్ష చూపుతోందని విమర్శించారు.గ్రామ పంచాయతీలు గ్రామాలకు సచివాలయాల వంటివని,ప్రజలకు పరిపాలన సౌలభ్యం కల్పించేందుకే కేంద్ర,రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంతో నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు.అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఎఫ్‌సీఐ ధాన్యం తరలించడంలో చేస్తున్న జాప్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని,రైస్ మిల్లుల గోదాముల నుండి ధాన్యాన్ని త్వరితగతిన తరలించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కన్నాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించేలా తక్షణ చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.అనంతరం,మే డే వేడుకల్లో ఉత్తమ కార్మికుడిగా ప్రశంసా పత్రం అందుకున్న గ్రామ సఫాయి కార్మికుడు లక్ష్మణ్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసీ ఛైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,మాజీ ఛైర్మన్లు కొలుగురి దామోదర్ రావు,నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచ్ పొట్టవతిని సతీష్,ఉప సర్పంచ్ ప్రశాంత్,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కట్ట రాజేందర్,ఎంఆర్ఓ హకీమ్,ఎంపీఓ రవిబాబు,ఏఈ రాజమల్లయ్య,ఇతర నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాస్కెట్‌బాల్ సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్

## కోచ్ శ్రీరామ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పిల్లల కోసం ఉచితంగా ట్రైనింగ్

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియం గ్రౌండ్‌లో స్క్రిమిష్ బాస్కెట్ బాల్ సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వారు మాట్లాడుతూ, పిల్లల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు అత్యంత కీలకమని తెలిపారు. క్రీడలు పిల్లలకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, టీమ్ వర్క్, ఆత్మవిశ్వాసం వంటి విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కోచ్ శ్రీరామ్ గత కొన్ని సంవత్సరాలుగా పిల్లల కోసం ఉచితంగా ఈ సమ్మర్ క్యాంప్‌ను నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారుఅలాగే క్యాంప్ కు చిన్నారులను పంపిస్తున్న తల్లితండ్రులను అభినందించారు. అలాగే స్టేడియం యందు అవసరమైన పలు సౌకర్యాల కల్పన విషయమై చర్యలు



తీసుకుంటామని తెలిపారు.కోచ్ శ్రీరామ్ మాట్లాడుతూ నేను నేర్చుకున్న ఈ క్రీడ నా గురువుల వద్ద నుండి ఇదే క్రీడ పది మందికి పంచాలని సేవా దృక్పథంతోని ఈ ఉచిత క్యాంపు ని నిర్వహిస్తున్నానని తెలిపారు. 365 రోజుల ఉచితంగా ట్రైనింగ్ ఇస్తాను అని తెలిపారు చిన్న వయస్సులోనే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడం ఎంతో అవసరమని సూచించారు.ప్రత్యేకంగా, వేసవి కాలము దృష్ట్యా చిన్నారుల పట్ల తల్లితండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ క్యాంప్‌లో పాల్గొంటున్న చిన్నారులు తమ ప్రతిభను మెరుగుపరుచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ రవి కుమార్ గారు, కౌన్సిలర్ అరవ లక్ష్మీ, జగిత్యాల జిల్లా బాస్కెట్ బాల్ సెక్రెటరీ డా. వేణు గోపాల్ గారు, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ విశ్వ ప్రసాద్ గారు, కోచ్ మరియు నిర్వాహకులు శ్రీరామ్ గారు, తల్లిదండ్రులు, విద్యార్థులు, వాకర్స్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కన్న తండ్రిని గెంటేసిన కొడుకు

**ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజెన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన మల్కపుల్ల సత్యనారాయణ (78) అనే వృద్ధ తండ్రిని కన్న కొడుకు గంగాధర్ ,కోడలు పుష్పలత లు శనివారం రాత్రి తిట్టి బలవంతంగా ఇంట్లోంచి గెంటివేశారు.ధీంతో సదరు వృద్ధుడు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తన ఇంటిలో రాత్రి ఆశ్రయమిచ్చి ఆదివారం ఉదయమే కొడుకును, కోడలును సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ కార్యాలయా నికి హరి అశోక్ కుమార్ పిలిపించి తండ్రి భూములు, ఇల్లు పట్టా చేయించుకొని, పోషించక గెంటి వేసిన విషయం లో తీవ్రంగా మందలించారు. వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం ఆ భూములు, ఇల్లు తండ్రి పేరిట చేయిస్తామని, 6 మాసాల జైలు శిక్ష వేయిస్తామని హెచ్చరించారు. కౌన్సిలింగ్ మేరకు ఇక ముందు వెళ్లగొట్టమని, పోషణ, వైద్య ఖర్చులు పెట్టుతూ సంరక్షిస్తామని అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధుని వారి ఇంటికి తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రతినిధులు గౌరి శెట్టి విశ్వ నాథము, పి. సి. హన్మంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ , పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన నీట్ యు జీ పరీక్ష కేంద్రాన్ని ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత పరిశీలించారు. నీట్ పరీక్ష నిర్వహణకు సంబంధించి కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోని గదుల అమరిక, సీసీ కెమెరాల ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం, భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని అధికారులకు సూచించారు.పరీక్ష నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులు సమయానికి కేంద్రానికి చేరుకునేలా మరియు వారికి కావలిసిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు.పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. అదేవిధంగా, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, డిఎంహెచ్ఓ సుజాత, ఎస్ కే ఎన్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ అరిగెల అశోక్, జగిత్యాల అర్బన్ తహసీల్దార్ రామ్ మెహన్, సంబంధిత అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు సన్మానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానం చేసినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేష్ తెలిపారు. మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన గంటే రామచంద్రం 522, అవురం శ్రీ నేత్ర 510, సాసాల అక్షిత్ 482 మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇదేవిధంగా ఉన్నత చదువుల్లో సైతం మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇక్కడ వార్డు సభ్యులు ఆవురం జ్యోతి, గెంటే శ్రీనివాస్,సాసల శ్రీనివాస్, అవురం లత తిరుపతి, దివాకర్ మల్లేశం,మహేష్, శేఖర్, పరశురాములు తదితరులు ఉన్నారు.



# రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో లైవ్ సర్జరీ సీపీడీ

## తక్కువ ఖర్చుతో ఆధునిక వైద్యం

## డా. బంగారి స్వామి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్‌లోని రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన "రెనే నీ రీప్లేస్‌మెంట్ లైవ్ సర్జరీ సీపీడీ – 2026" కార్యక్రమం విజయవంతమైంది. వైద్య రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులపై అవగాహన కల్పించేందుకు కరీంనగర్ లో నిర్వహించిన ఈ సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 220 మంది ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు హాజరయ్యారు.ఈ కార్యక్రమం సందర్భంగా రెనే హాస్పిటల్‌లో ఆరు మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సర్జరీలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో త్రిధా హోటల్స్‌లోని ఉత్సవ్ హాల్‌కు ప్రత్యక్ష ప్రసారం చేశారు. అక్కడ ఉన్న వైద్యులు ఈ శస్త్రచికిత్సలను వీక్షిస్తూ, నిపుణులైన సర్జన్ల నుండి విలువైన సూచనలు, మెళకువలను తెలుసుకున్నారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య రంగంలో నిరంతర అభ్యాసం ఎంతో అవసరమని తెలిపారు.ఇలాంటి లైవ్ సర్జరీల ద్వారా యువ వైద్యులకు మంచి అవగాహన లభిస్తుందని పేర్కొన్నారు.అతిథులుగా డాక్టర్ అఖిల్ దాడి, డాక్టర్ రజిని ప్రియదర్శిని పాల్గొన్నారు.రెనే హాస్పిటల్ అధినేత, ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణలో హైదరాబాద్ మినహా, రోబోటిక్ విధానంలో మోకాలి కీలు మార్పిడి చికిత్సను కేవలం రెనే హాస్పిటల్‌లోనే అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణంగా ఉందన్నారు. ఎంతో ఖరీదైన ఈ చికిత్సను మన ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో అందించడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు.ఈ కార్యక్రమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ బంగారి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్ ఆర్ముగం, డాక్టర్ రత్నాకర్ రావు, డాక్టర్ కృష్ణ కిరణ్, డాక్టర్ ఆదర్శ అన్నపరెడ్డి, డాక్టర్ అఖిల సుందర్, కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, తానా కరీంనగర్ కోశాధికారి డాక్టర్ వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..





## హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

శ్రీ వెంకరేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో హిందూ సమ్మేళనం ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని, ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ, హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు. వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సామాజిక సమరసత, సంస్కృతిసాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి, తిప్పర్తి రమాదేవి తదితరులు మాట్లాడుతూ, సనాతన ధర్మం, సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్ సమితి బాధ్యులు,సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వైభవంగా వెంకటేశ్వర స్వామి జాతర..

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి, జివిఆర్, పార్టీ నేతలు

**మానకొండూరు, ప్రభాతవార్త :**

మానకొండూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమం వైభవంగా జరిగింది. జాతరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, కరీంనగర్ పట్టణం నుండి, తిమ్మాపూర్ మండలం నుండి ప్రజలు తరలివచ్చారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసచారి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తుల సౌకర్యం కోసం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి జాతరలో మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు, మార్కెట్ చైర్మన్ మద్రి ఓదెలు, జగ్గయ్యపల్లి, మానకొండూర్ సర్పంచ్ పాకాల వందన రెడ్డి, తాళ్లపల్లి వర్షిని శేఖర్ గౌడ్, నందగిరి రవీంద్ర చారి, దవ్వ శ్రీనివాస్ రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఏగాపుల శ్రీనివాస్ గౌడ్, పిట్టల మధు, నెల్లి మురళి, కొండ్ర సురేష్, శంకర్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వాంతరి దేవాలయంలో విదియ పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేకపల్లకి సేవ

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**

పట్టణంలోని చింతకుంట వాడలో శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో విదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము,ఆయుష్మానుభవ, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని తెలిపారు తదియ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు యిట్టి కార్యక్రమములో..ఫౌండర్ !!చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్‌సహాయ కోశాధికారి వడ్ల గట్ట గోపి స్వాతి,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్,సహాయ కార్య దర్శి భారతల రాజసాగర్, వడ్లకొండ అర్చన, చెన్నూరి శ్రీధర్,వేముల రాజేష్,అర్చకులు శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త



## వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ (డంపింగ్ యార్డ్) నిరసన దీక్షల విరమణ

### -- ప్రభుత్వం నుండి ప్రకటన ఇప్పిస్తా...

### -- ఇంచార్జి ప్రణవ్ బాబు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

దేశ వ్యాప్తంగా సోమవారం వెలువడనున్న 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాల కోసం 140 కోట్ల మంది ప్రజలు ఎదురుచూస్తున్న ఉత్కంఠకు ముందే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుత వాతావరణంలో గత 42 రెండు రోజులుగా జరుగుతున్న డంపింగ్ యార్డ్ రద్దు కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు ఫలితం ఆదివారంమే లభించింది. నియోజకవర్గ పార్టీ నేత వొడితల ప్రణవ్ పట్టుబట్టి ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ మేరకు ఆదివారం డంపింగ్ యార్డ్ రద్దు కోసం నడుస్తున్న దీక్షలను అఖిలపక్ష, జెఏసి నేతలతో సంప్రదించి దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ.... వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి ప్రతిపాదనలేదని, ప్రజలు 42 రోజులుగా ఈ ప్రాజెక్టు వద్దని చేస్తున్న నిరసన దీక్షలకు మంత్రులు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు ప్రాజెక్టు వల్ల జరిగే నష్టాలకు భయపడుతుండడంతో హుజురాబాద్ బిడ్డగా ఈ ప్రాంతానికి పదవి, ఉన్నా లేకపోయినా నిరంతరం సేవ చేస్తానని ఆయన అన్నారు. దీక్ష మొదలైన రెండో రెండో రోజే ప్రభుత్వం నుండి హామీ ఇప్పిస్తానని చెప్పానని, దాని ప్రకారం మంత్రులు హామీ ఇచ్చారని అన్నారు. ప్రభ్నుత్వకు, ప్రజలకు మధ్య వారధిగా తాను ప్రజల కష్టాల్లో తోడుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

**-- డంపింగ్ యార్డ్ రద్దు ఉద్యమానికి విరమించడం లేదు.... విరామం మాత్రమే...**

హుజురాబాద్ పట్టణ ప్రాంత ప్రజలకు ప్రాణాంతకంగా మారనున్న సిర్సపల్లి వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ రద్దు కోసం జరుగుతున్న ప్రజా ఉద్యమాన్ని విరమించడం లేదని, ఉద్యమానికి తాత్కాలిక విరామం మాత్రమే ఇవ్వడం జరిగిందని అఖిలపక్ష కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ ప్లాంట్ రద్దు కోసం గత నలభై రెండు రోజులుగా అన్ని వర్గాల ప్రజలు అఖిలపక్షం ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఉద్యమించడమే కాకుండా, అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన నిరవధిక నిరసనలో పాల్గొన్న తీరు చారిత్రాత్మకమైనదని అన్నారు. 42 రోజుల ప్రజా ఉద్యమానికి స్పందించిన ప్రభుత్వం తమ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ద్వారా తెలంగాణ ప్రభుత్వంలో కీలకపాత్రను నిర్వహిస్తున్న సీనియర్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ రద్దు కోసం ఉద్యమిస్తున్న అఖిలపక్ష కమిటీ సభ్యులతో దాదాపు గంట సేపు విస్తృత చర్చలు జరిపారని అన్నారు. మంత్రితో జరిగిన చర్చల్లో అఖిల పక్ష కమిటి బాధ్యులతో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులు దాదాపు యాభై మంది పాల్గొన్నారని, తమ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తుందని, అందులో భాగంగానే సిర్సపల్లి వద్ద ప్రతిపాదించిన ప్లాంట్ ఏర్పాటు విషయంలో ముందుకుపోకుండా, సహచర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టమైన మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వమే ఒక అడుగు ముందుకు వేసి, సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రావడంతో ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్యమానికి తాత్కాలికంగా విరామం ప్రకటిస్తు న్నాం తప్ప, ప్రభుత్వం సరైన సమయంలో ప్లాంట్ ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించకపోతే, ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ, తిరిగి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని ఈశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఈ మేరకు చర్యలను ప్రారంభి స్తుందన్న విశ్వాసం తమకు ఉందని ఆయన పేర్కొన్నారు. గత 42 రోజు లుగా అఖిలపక్ష కమిటీ నేతృత్వంలో జరిగిన ఉద్యమంలో పాల్గొన్న సబ్బండ వర్గాల ప్రజలకు, రాజకీయ పార్టీలకు, ప్రజాప్రతినిధులకు, ప్రజా సంఘా లకు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





# వైభవంగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు....పోచమ్మ భూనాలు.

.వీణవంక , ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ చల్లూరు... గొ లపల్లి గ్రామాల్లో భూలక్ష్మి మహాలక్ష్మి ్మ, బొడ్రాయి, పోచమ్మ,నాగదేవత ప్రతిష్ఠ



మహోత్సవం లో భాగంగా ఆదివారం గ్రామస్థులు మొదట గ్రామ పోలిమెర్లలో గల పోచమ్మవద్దకు బోనాలతో మహిళలు ఊరేగింపు వెళ్లి నైవేద్యం సమర్పించి ,మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ దేవతలను ఊరేగింపు నిర్వహించగా మహిళలు పెద్ద సంఖ్యలో హారతులతో స్వాగతంపలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు,సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,మాజీ సర్పంచులు లక్ష్మీ ్మ మళ్ళా రెడ్డి,జ్యోతి రమేష్ లతో గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక లారీ పట్టివేత

దమ్మపేట రూరల్ మే 3 ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశించిన ఇసుక లారీని ఆదివారం పోలీసులు పట్టుకున్నామని ఎస్సై తెలిపారు. పట్టుకున్న లారీపై కేసు నమోదు చేశారు. ఇసుకను ఎవరైతే దమ్మపేట మండలంలోకి తీసుకొని వస్తున్నారో వారిని ముద్దాయిలుగా చేర్చి కేసును నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ ఇసుక రవాణా లో ఉన్న ముద్దాయిలను బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

# ఐదు లారీలు, ఒక జేసీబీ ను సీజ్ చేసిన జిల్లా పోలీసులు

కొత్తగూడెం క్రైమ్, మే 3 ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఆదివారం ఉదయం ఐదు లారీలు, ఒక జేసిబి ను జిల్లా పోలీసులు సీజ్ చేయడం జరిగింది. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలను, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక లారీ, బూర్గంపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు లారీలు, ఒక జెసిబీను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత శాఖాధికారులతో సమన్వయం పాటిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టుబడిన ఇసుక అక్రమ రవాణాదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# మండలంలో దొంగల బీవత్సం......

## బంగారం నగదు అపహరణ...

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్న పోలీసులు

చంద్రుగొం(ప్రభాతవార్త

చంద్రుగొండ మండలంలోని గత కొన్ని నెలల నుండి దొంగలు భీమత్యం సృష్టిస్తున్నారు .... వివరాల్లోకి వెళ్తే చంద్రుగొంమండలం చంద్రుగొండ గ్రామ పంచాయతీ అంబేద్కర్ నగర్ కుచెందిన వాడపల్లి వెంకటి తెలిపిన వివరాల ప్రకారం కుటుంబం తో. గత నెల 29 4 2026న రాత్రి ఎనిమిది గంటల సమయంలో. భార్య వెంకటమ్మతో కలిసి ఇంటికి తాళం వేసి ఏన్కూర్ మండలం లింగన్నపేట గ్రామం లో బంధువుల వివాహానికి వెళ్ళినారు తిరిగి శనివారం రాత్రి తొమ్మిది గంటల సమయం కి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులు తాళం పగలగొట్టి ఉండగా ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి బీరువా లాకర్లో దాచిన ఆరు గ్రాముల బంగారం మరియు నగదు 40000 కనిపించలేదు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం కలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి పై న తెలపబడిన సొత్తును తొలగించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి సీఐ శ్రీలక్ష్మి ్మ తన సిబ్బందితో ఘటన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి దర్యాప్తు చేసినారు. దొంగల ఆచూపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేమని వారు తెలిపారు ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతా ప్రజలకు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే ముందు తమ

# ఆలయ దర్శనానికి వెళ్లగా ....ఆలయానికి తాళం....

## అగౌరవం జరిగిందని సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త :

మా గ్రామములోని నూతనంగా నిర్మించిన సీతారామాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు నేను,పాలక వర్గం వెళ్లగా ఆలయానికి తాళం వేసి ఉన్నందున మాకు అగౌరవం జరిగిందని మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేసింది. ఆదివారం విలేకరులకు పంపిన పత్రికటన ద్వారా ఆమె మాట్లాడుతూ ఆలయ



నిర్మాణానికి ఎంతమంది దాతలు విరాళాలు,సహకారం ,గ్రామస్థుల పూర్తి సహకారం తో నిర్మించబడిందన్నారు. గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,కొంత మంది వ్యక్తులు ఆధిపత్యం చెలాయిస్తూ గుడి తాళాలు దగ్గర ఉంచుకొని పాలక వర్గానికి సంబంధం లేదంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని సర్పంచ్ తో పాటు పాల వర్గం ఆరోపించింది. ఆలయ ప్రారంభోత్సవానికి నన్ను,నా పాలక వర్గానికి,గ్రామములోని మాజీ ప్రజా ప్రతినిధులు,కుల సంఘాలనాయకుల సమాచారమివ్వకుండా ప్రారంభం చేయించాడ న్నారు. ఒక బి సి బిడ్డన ని గ్రామములో ఓర్వలేక ఎల్లా రెడ్డి ఇవన్నీ చేస్తున్నాడని ,గ్రామములో ఇలాంటి వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోనీ ,మాకు అగౌరవం ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ తో పాటు పాలక వర్గం కోరింది. ఈ విషయం పై మాజీ మేకల ఎల్లా రెడ్డి నీ వివరణ కోరగా సమయపాలన పాటించడం కుండా దర్శనానికి వచ్చారని,వారు చేసిన ఆరోపణలో నిజంలేదని తెలిపారు. . .

# ఆర్థిక భరోసా తో....

## నేరవేరిసొంతింటి కళ......

.వీణవంక , ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత హుజురాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా మొదటిదశ లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకునే విధంగా వారికి ఆర్థిక భరోసా కల్పించి, ఇందిరమ్మ ఇంటి ద్వారా పేదవాడి సొంతింటి కల నెరవేర్చుమణి నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్



అన్నారు. ఆదివారం వీణవంక మండలము లో నీ పోతిరెడ్డి పల్లి గ్రామములో రాపర్తి పద్మ రవి,రాపర్తి జ్యోతి శ్రీనివాసులు నూతనంగా ఇందిరమ్మ ఇళ్ల ను నిర్మించుకొని గృహ ప్రవేశానికి సిద్ధం చేసుకోగా,వీటికి హుజురాబాద్ నియోజక వర్గ ఇంఛార్జి ఒడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దీనికి ముందు ఆయనతో పాటు నేతలకు గృహ లబ్ది దారులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, డైరెక్టర్ శ్రీపతిరెడ్డి,మాజీ సర్పంచ్ పంజాల సతీష్ అనూష,కొమ్మిడి రాకేష్ రెడ్డి,మేకల ఎల్లారెడ్డి,నల్ల కొండల్ రెడ్డి,పత్తి సమ్మి రెడ్డి, పల్లెర్ల కిరణ్,చేపూరి రాజు,రాపర్తి కొండల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



# నేత్రదాత నాగిశెట్టి అంజమ్మ సంస్మరణ సభ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని డీసీఎంఎస్ కాలనీలో నేత్రదాత నాగిశెట్టి అంజమ్మ (55) సంస్మరణ సభను ఆదివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్ర దాతకు నివాళులు అర్పించి వారి



కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. నాగిశెట్టి అంజమ్మ 2442026 రోజున గుండెపోటుతో మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరి అందులకు చూపును ప్రసాదించారు. ఆదివారం నేత్రదాత నాగిశెట్టి అంజమ్మ నివాసంలో సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు యం. నరహరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షులు మచ్చగిరి నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు (డీలర్) నేత్ర అవయవ శరీర దానాలపై సభకు వచ్చిన బంధుమిత్రులకు అవగాహన కల్పించి, భర్త కనకయ్య, కుమారుడు సాయిరాం, కూతుర్లు ముద్ర కోల రజితసంపత్, గుడ్ల స్వప్నశ్రీనివాస్, ముద్రకోల సరితదేవరాజు కుటుంబ సభ్యులకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు,ముస్త్యాల జగదీశ్వర్,చిటికేసి శివానందయ్య, చిదురాల శ్రీనివాస్,వంగల రమేష్ యోగా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో అనారోగ్యానికి గురై ఆస్పత్రులలో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన పలువురు బాధిత లబ్ధిదారులకు ఆదివారం స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ కౌన్సిలర్లు పొనగంటి రాము,ఫిరోజ్ మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ కౌన్సిలర్ పతకాల రమేష్, సర్పంచ్ పూర్ణచందర్, దుర్గప్రసాద్,సలీం తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో సమ్మర్ చెస్ కోచింగ్ క్యాంప్

## - మే 10న ఓపెన్ టోర్నమెంట్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో మేధస్సు, సహనం, విశ్లేషణా సామర్థ్యాలను పెంపొందించేందుకు సమ్మర్ చెస్ కోచింగ్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మే 4 నుంచి 17 వరకు రెండు వారాల పాటు జరిగే ఈ శిక్షణ శిబిరాన్ని రామయ్య చెస్ అకాడమీ ఆధ్వర్యంలో మూడు కేంద్రాల్లో నిర్వహించనున్నారు. రమేష్‌నగర్‌లోని ఉషోదయ హైస్కూల్‌లో ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, అడ్డగుంటలోని శ్రీరామ విద్యానికేతన్‌లో 9 నుంచి 10 గంటల వరకు, పవర్ హౌస్ కాలనీలోని స్పెక్ట్రా హైస్కూల్‌లో 10 నుంచి 11 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. క్యాంప్ ఫీజు రూ.1200గా నిర్ణయించారు. ఇదే సందర్భంగా మే 10న ఆదివారం ఉదయం 9 గంటలకు అడ్డగుంటలోని శ్రీరామ విద్యానికేతన్‌లో ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ప్రవేశ రుసుము రూ.100గా నిర్ణయించగా, ముందస్తుగా గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం ద్వారా చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు. ఆలస్యంగా వచ్చే ఎంట్రీలను అనుమతించరని నిర్వాహకులు స్పష్టం చేశారు. పోటీలో పాల్గొనే వారు తమ ఆధార్, జనన తేదీ, ఫోటోతో పాటు పూర్తి వివరాలు అందజేయాల్సి ఉంటుంది. అన్ని పాల్గొనేవారికి ఈ సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి. ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు, ప్రత్యేక పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. పాల్గొనేవారు చెస్ బోర్డు, కాయిన్స్, క్లాక్, భోజన ఏర్పాట్లు వంటి అవసరమైన సామగ్రి వెంట తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పందిళ్ల నర్సయ్య స్మారకార్థం స్పాన్సర్‌షిప్ లభించగా, శ్రీరామ విద్యానికేతన్ యాజమాన్యం సహకరిస్తోంది. ఈ సందర్భంగా చెస్ కోచ్ రామయ్య, చెస్ నవీన్ మాట్లాడుతూ, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు 7396780088 నంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు.

## పొత్కపల్లిలో 2006-07 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం పొత్కపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం 2006-07 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. సంవత్సరాల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్న సహపాఠులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకొని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు పాఠశాల రోజుల అనుభవాలు, గురువుల బోధన, ఆటలు, స్నేహ బంధాలు గురించి చర్చించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా తమను తీర్చిదిద్దిన గురువులను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించేందుకు



ముందుకు రావాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ సమ్మేళనం పాత విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఓదెల ఆర్యవైశ్య మండల అధ్యక్షునిగా అల్లంకి శేషుమూర్తి

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య మండల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండల కమిటీ, అలాగే మండల యూత్ కమిటీ, మహిళా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఆర్యవైశ్య మండల అధ్యక్షునిగా అల్లంకి శేషుమూర్తి, జనరల్ సెక్రెటరీగా ముత్యాల నాగరాజు, కోశాధికారిగా కందం వేణు, ఉపాధ్యక్షులుగా ఖండం రమేష్, ఇరుకుల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షునిగా పుల్లూరి పృథ్వీరాజ్, ఉపాధ్యాక్షునిగా గంగిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శిగా ఎలుగూరి భీమేష్, క్యాషియర్ గా ఖండం మనితేజ, మహిళా అధ్యక్షురాలుగా ఖండం స్వప్న, ఏకగ్రీవంగానియమితులైనారు ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆర్యవైశ్య మండల అధ్యక్షులు అల్లంకి శేషుమూర్తి మాట్లాడుతూ సంఘం కట్టుబాట్లకు సహకరించుకుంటూ సంగం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమానికి ఓదెల మండలంలోని ఆర్యవైశ్య సేనులు అందరు పాల్గొన్నారు

## ఉరుములకు ఉలిక్కిపడుతున్న అన్నదాత

ఆదివారం ఈదురు గాలులతో బెంబేలు

పరదాల కోసం పరుగులు

వాన పడితే అప్పులపాలే

గోవిందరావుపేట మండల రైతుల ఆవేదన

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

మండలంలో వరుణుడి భయంతో, రైతన్నలకు కంటిమీద కునుకు కరువైంది. ఉదయం ధాన్యం ఆరబోస్తే, సాయంత్రం ఉరుములు, మెరుపులతో పరుగులు తీసి పరదాలు కప్పాల్సి వస్తోంది. లక్నవరం చెరువు కింద 6000, చెరువు నీళ్లతో, బోర్ల కింద 2000 ఎకరాల్లో రబీ సాగు చేశారు. ఇప్పటికీ సగం ధాన్యం కూడా కేంద్రాలకు చేరలేదు. మండలంలో ఐకెపి11, పిఎసిఎస్10 కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతున్నాయి. మరో 20 రోజులు వాన పడకుంటే బతికిపోతాం" అని రైతులు వాపోతున్నారు. వర్షం వస్తే పంటంతా బూడిదేనని ఆందోళన చెందుతున్నారు.

## జాతీయ స్థాయి సెస్టోబాల్ పోటీలకు వర సిద్దు ఎంపిక

గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్

విద్యార్థి ప్రతిభను అభినందించిన వైనం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



జాతీయ స్థాయి సెస్టోబాల్ పోటీలకు వర సిద్దు ఎంపిక అయ్యాడని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు. గత నెల జగిత్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సెస్టోబాల్ క్రీడల్లో గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థి ఎస్. వర సిద్దు 9వ తరగతి చదువుతూ పెద్దపల్లి జిల్లా తరఫున రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ చూపి జాతీయ స్థాయికి అర్హత సాధించాడు. ఈ నెల 5 నుండి 7 వరకు హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాడు. చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయుడు అజయ్ కుమార్, విద్యార్థి తండ్రి సంజీవ రాజ్ పాల్గొని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.

## ఎలకలపల్లి గేట్‌లో సమస్యలపై మేయర్‌కు వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల విలీనమైన 21వ డివిజన్ వీర్లపల్లి లక్ష్మీ పురం గేట్ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ మేయర్ మహంకాళి స్వామి గారికి లిఖితపూర్వక వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో గేట్ పరిధిలో డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, రోడ్ల దుస్థితి, తాగునీటి సరఫరా లోపాలు, వీధి దీపాల కొరత వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దోమల వ్యాప్తితో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా కొత్తగా విలీనమైన ప్రాంతాలకు మున్సిపల్ సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని, తక్షణమే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. ప్రధాన రహదారులు మరమ్మతు చేయడం, డ్రైనేజ్ లైన్లను శుభ్రపరచడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం, వీధి దీపాలను ఏర్పాటు చేయడం వంటి పనులను ప్రాధాన్యతగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# పెద్దపల్లి వార్త

## రైతు వేదికలలో శాస్త్రవేత్తలను అనుసంధానం చేస్తూ సమావేశాలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రైతు వారము మే 4 న వ్యవసాయ శాఖ అన్ని రైతు వేదికలలో శాస్త్రవేత్తలను అనుసంధానం చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నది. ఇట్టి సమావేశంలో ప్రధానంగా మూడు అంశాల పైన చర్చించడం జరుగుతుంది. మొదటిది నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం మూడవది వరి సన్న రకాల ప్రోత్సాహం. కావుఇట్టి కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము.

## ఉప సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం రాష్ట్ర ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు తలారి స్వప్న సాగర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని నియమించారుపెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గా మేడి అశోక్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ నాయకులు రాములు నాయక్, బొట్ల కార్తీక్, కొప్పుల మహేష్, జిల్లా కమిటీ ఇంచార్జి స్వప్న నరేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లు గోలి సుధాకర్, హరీష్, జంగా అనిల్, ధర్ముల రవి పాల్గొన్నారు.

## కొండేంగ వేషంతో కోతులను తరిమిన యువకుడు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



మున్సిపల్ 12వ వార్డు పరిధిలో కోతుల బెడద తీవ్రరూపం దాల్చడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజీవ్ రహదారి, స్వప్న కాలనీ, టౌన్ షిప్, సాయిబాబా టెంపుల్, జవహర్ నగర్ ప్రాంతాల్లో కోతుల సంచారం ఎక్కువై ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు వినూత్నంగా స్పందించారు. మున్సిపల్ కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్, మాజీ వార్డు సభ్యుడు అమిరిశెట్టి తిరుపతి ఆధ్వర్యంలో ఒక యువకుడికి కొండేంగ వేషధారణ చేయించి కాలనీల్లో తిరుగుతూ కోతులను తరిమివేశారు. ఈ చర్యతో కోతులు పారిపోవడం తో ప్రజలకు కొంత ఉపశమనం లభించింది. కోతుల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అమిరిశెట్టి రాజలింగం, మాటేటి సంజీవ్, వినయ్, ఎం.డి. నయీమ్, టింకు, దొడ్ల సందీప్, పుప్పాల సురేష్, నోముల రాకేష్, లక్ష్మణ్, కుమార్, స్వామి, చైతన్య, సమీర్, కొలిపాక రాజకుమార్, జూపాక స్వామి, సాయి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల/ ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, తన నియోజకవర్గంలో కూడా రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, ఆదివారం మల్యాల మండలం నూకపల్లిలో ఇందిరమ్మ లబ్ధిదారులైన పడి గల శిరీష వంశీ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, నియోజకవర్గంలో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు, వాటి నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు, పేదలకు సొంతింటి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు, కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, రానున్న రోజుల్లో నిరుపేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇళ్లకు ప్రతిపాదనలు తయారు చేస్తామని ఆందోళన చెందాల్సిన పని లేదు అన్నారు,అనంతరంగ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్లనో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు, కార్యక్రమంలో నీ పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## అగ్ని ప్రమాదం సంభవించి మొక్కజొన్న దగ్ధం రెండు ఎకరాల పంట నష్టం

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని గోస్కుల శంకర్ కు చెందిన మొక్కజొన్న పంటలో అగ్ని ప్రమాదం సంభవించడంతో మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమై రైతుకు తీవ్ర నష్టాన్ని తీసుకువచ్చింది. అగ్ని ప్రమాదం జరిగి అంటుకున్న రెండు ఎకరాల మొక్కజొన్నను స్థానికులు చూసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో అప్పటికే మొక్కజొన్న పంట దాదాపు 70 శాతం కు పైగా అగ్నికి ఆహుతి అయిపోయింది. అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. రైతుకు చెందిన మొక్కజొన్న పంట పూర్తిస్థాయిలో కాలిపోకుండా కొంతవరకు అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. రెండెకరాలలో వేసిన పంట అగ్ని ప్రమాదానికి గురై మొక్కజొన్న కంకులు అన్ని కాలిపోవడంతో రైతు కన్నీరు మున్నీరై విలపించాడు. అగ్ని ప్రమాదానికి కారణం ఏంటనేది అధికారులు నిర్ధారించాల్సి ఉంది. రైతు మాత్రం షార్ట్ సర్క్యూట్ తోనే అగ్ని ప్రమాదం సంభవించిందని పేర్కొన్నాడు. రెండు ఎకరాలలో వేసిన పంట చేతికందే సమయంలో అగ్ని ప్రమాదానికి గురవడం ఆ రైతు ఇంట విషాదాన్ని నింపింది.

## నేడు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగా హన

మల్యాల / ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 5 సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారి శ్యాంప్రసాద్ విస్తరణ అధికారి అనిల్ కుమార్ తెలిపారు, ఈ సందర్భంగా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న లాభదాయకమైన వివిధ పంటల సాగు, పంట మార్పిడితో సాగు విధానం, కోతుల బెడద లేకుండా అధిక లాభాలు ఇచ్చే ఆయిల్ ఫ్పా సాగు, కూరగాయల సాగు వంటి ఆధునిక పద్ధతులు తదితర ప్రత్యామ్నాయ పంటలపై ఉద్యాన అధికారులు, సైంటిస్టుల ఆధ్వర్యంలో సలహాలు సూచనలను అందజేయడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వ అందజేస్తున్న ప్రోత్సా కాలపై రైతులకు వివరిస్తారని తెలిపారు, ఇట్టి రైతు అవగాహన సదస్సు ధర్మపురి రోడ్డు మార్గంలో గల బిఎల్ ఎన్ (బూసి లక్షీ ్మనారాయణ) గార్డెన్స్ లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు జరుగుతుందని, జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్,, బీర్పూర్, సారంగాపూర్, మేడిపల్లి ,మల్యాల, కొడిమ్యాల మండల రైతులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని కోరారు,

## గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గం

చొప్పదండి,ప్రభాతవార్త:



గౌడ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం యువజన సంఘం అధ్యక్షుడు బొడిగే సాయి కృష్ణ గౌడ్ ఎన్నుకున్నాడు. గౌరవ అధ్యక్షుడిగా బొడిగె గంగరాజు, ముఖ్య సలహాదారులు బోడిగే శ్రీనివాస్, పూదరి మధు, బూరుగు నరేష్, ఉపాధ్యక్షులు బుర్ర హరీష్, బత్తిని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బోడిగే శ్రావణ్ కుమార్,ప్రచార కార్యదర్శి పూదరి అనిల్,సంయుక్త కార్యదర్శిలు పొన్నం శ్రీనివాస్, జాగిరి సాయి గణేష్, కార్యవర్గ సభ్యులు కట్ల ఉపేందర్, బొడిగె నిఖిల్ , బొడిగె సాయి చందు, బోడిగే వినయ్ లను ఎన్నుకున్నారు. అనంతరం గౌడ కౌన్సిలర్ పెరమండ్ల మానస గంగయ్య గౌడ్, ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ లకు సన్మానం చేశారు. పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన గౌడ విద్యార్థులు బొడిగె గగన శ్రీ, జాగిరి మణిచరణ్, చేపూరి స్నేహ, బుర్ర వర్షిత లకు శాలువ తో సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ మానస గంగయ్య గౌడ్ విద్యార్థులకు శాలువాతో సన్మానించి మెమొంటో అందించి అభినందించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర మల్లేశం, డైరెక్టర్లు బోడిగే శ్రీనివాస్, బట్టు రాజు, పూదరి శ్రీనివాస్, నాయకులు బత్తిని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వీణాదరీ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని వీణాదరి విద్యాలయం విద్యార్థులకు ప్రతిభా పురస్కారం దక్కింది. ఈ మేరకు శ్రీనివాస్ రమణ ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షలో రాష్ట్రస్థాయిలో వీణాదరి విద్యార్థి ఐదవ వ స్థానం పొందారు. గుంటి సాద్విని రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచాగా కే. సాయి శ్రీ, సమీక్ష, జే. మనికేశ్వరి అత్యుత్తమ ఫలితాలు సాధించారు. వీరిని ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

## అనుమానాస్పద వ్యక్తులు వాహనాలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలి

### మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్

మల్యాల/ ప్రభాతవార్త



కరీంనగర్ లో పి ఎం జి జువెలరీ షో రూమ్ లో ఆదివారం దుండగులు తుపాకులతో బెదిరించి భారీ దోపిడీకిపాల్పడిన ఘటన నేపథ్యంలో ప్రజలు అనుమానిత వ్యక్తులు, వాహనాల పట్ల వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆదివారం మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు, కరీంనగర్ లో జరిగిన భారీ దోపిడీ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలు విడుదల య్యాయనీ, ఫుటేజీలో కనిపించిన నలుపు రంగు పల్సర్ బైక్, తెలుపు రంగు అపాచీ బైక్ లపై సంచరిస్తున్న దుండగులను, వాహనాలు కనిపించినట్లయితే, వారిని గుర్తించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ పోలీసులకు లేదా 100 కు సమాచారం అందించాలని కోరారు, అంతేకాకుండా దోపిడి దొంగల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అంతే కాకుండా, గ్రామాలు, పట్టణాలలో కూడా అనుమానిత వ్యక్తులు, వాహనాలు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించే పోలీసులకు సహకరించాలని కోరారు,

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల డిఎస్పి

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు లోని శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం జగిత్యాల డిఎస్పీగా నియమితులైన పురుషోత్తం రెడ్డి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలను అందించి సత్కరించారు,

## వివాహానికి హాజరైన బయ్యారం సర్పంచ్ ల ఫోరం

బయ్యారం,ప్రభాతవార్త,మే 3.



బయ్యారం మండలం నారాయణ పురం గ్రామపంచాయతీ సర్పంచ్ సోలం బాలకృష్ణ అంజలి దంపతుల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బయ్యారం మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు చింత ప్రసాద్,ఉపాధ్యక్షులు సర్పంచ్ శివాజీ,జనరల్ సెక్రెటరీ సర్పంచ్ వజ్జ భద్రయ్య,జిల్లా మెంబర్ సర్పంచ్ బొల్లి జయంతి వెంకట కృష్ణ,నామలపాడు సర్పంచ్ వర్స దీపా ప్రకాష్ దొర,ఇస్లాపురం సర్పంచ్ సర్పంచ్ ఎట్టి సరోజినీ, కాచినపల్లి సర్పంచ్ యాలం రేవతి,కోటగడ్డ సర్పంచ్ కాయం వరలక్షి ్మ,బాల్య తండ సర్పంచ్ దేవుజి, వెంకటాపురం సర్పంచ్ బొర్రా కృష్ణ,సనప సోమేశ్,పొడుగు సుగుణ,గణేష్,వట్టం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఇండ్ల కల...కాంగ్రెస్ తోనే సాధ్యం

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సత్యప్రసన్నారెడ్డి

రామడుగు, ప్రభాతవార్త :

పేదింటి ఇండ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా వెంకటరెడ్డి అన్నారు. మండలం లోని గోపాల్ రావుపేట్ లో బాణాల లాస్య ప్రశాంత్ ల నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఇందుర్తి రాజమ్మ ,కడారి మోనిక సతీష్ ల నూతన ఇందిరమ్మ గృహ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా సత్యప్రసన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను పేదలకు 5 లక్షల రూపాయలతో కేటాయించినందుకు పేద మహిళల కండ్లలో సంతోషం చూస్తుతున్నామని ఇంత మంచి కార్యక్రమం చేపట్టినందులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కరీంనగర్ జిల్లా మహిళల తరుపున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో గోపాల్ రావుపేట్ ఉపసర్పంచ్ బుర్ర నరేష్ ,వార్డ్ మెంబర్ లు నేరెళ్ల కవిత రాజు,పల్లపు చిరంజీవి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రేణికుంట బాపురాజు, అలువాల రేణుక,ఇనుగుర్తి శ్రీనివాస్, ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త



# ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:



ఎన్నో హక్కులను సాధించి, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండేది ఐఎన్టియూసి కార్మిక సంఘం మాత్రమే అని కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు.79వ ఐఎన్టియూసి యూనియన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి ఆర్ జి త్రీ ఓసిపి1 సైట్ ఆఫీస్ వద్ద ఐఎన్టీయూసి జెండా ఎగరవేసి ఆదివారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, పిట్ కార్యదర్శి తోకల ప్రవీణ్ రెడ్డి, ఏరియా కోశాధికారి కొలిపాక సారయ్యలతో కలిసి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సుకై నాటి దేశ నాయకులచే ఏర్పాటు చేసుకున్న కార్మిక యూనియన్ ఐఎన్టీయూసీ యూనియన్ అని, నాటినుండి అనుక్షణం పనిచేస్తూ, ఎన్నో హక్కులను సాధించి, ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండే ఐఎన్టియూసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐఎన్టియూసి కుటుంబ సభ్యులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణిలో ఐఎన్టియూసి అనుబంధంగా జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి నేతృత్వంలో రేవల్లి రాజారాం ఆధ్వర్యంలో కార్మికుల కోసం యూనియన్లను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేస్తున్న ఐఎన్టియూసి యూనియన్ నేడు తెలంగాణ ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో, జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని రకాల కార్మిక వర్గం శ్రేయస్సు కోసం నిరంతరంపనిచేస్తుందన్నారు. సింగరేణిలో నాటి కేంద్రమంత్రి దివంగత వెంకటస్వామి సేవలను గుర్తు చేస్తూ, నేడు మన పార్లమెంటు సభ్యులు వంశీకృష్ణ చేస్తున్న సేవలను గుర్తు చేశారు. ఐఎన్టియూసి పై నమ్మకంతో ఆర్ జి త్రీ ఏరియాలో గెలిపించిన కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో భాగంగా ఉద్యోగులకు టీ, టిఫిన్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు రాచర్ల వినయ్,జి.శ్రీను, సాతిని నాగరాజు, కనకయ్య, చిట్టవేన శ్రీనివాస్, రాజన్న, రాజిరెడ్డి,సమ్మయ్య లతోపాటు ఐఎన్టియూసి కార్యకర్తలు, సింగరేణి, కాంటాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే కియా హాస్పిటల్ ప్రారంభం

## -డాక్టర్ పుల్లెల రాజేంద్రప్రసాద్ కీర్తన

రామగిరి ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష ్యంతోనే కియా హాస్పిటల్ ప్రారంభించినట్లు వైద్యులు పుల్లెల రాజేంద్రప్రసాద్ కీర్తన దంపతులు అన్నారు. ఆదివారంరామగిరి మండలం కల్వచర్ల ప్రధాన రహదారిలో కియా హాస్పిటల్ నుప్రారంభించారు. కరీంనగర్ లో ప్రధాన ఆస్పత్రి ఉండగా ఇక్కడ బ్రాంచ్ ఆస్పత్రిని ప్రారంభించామని వారు పేర్కొన్నారు.పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దృక్పథంతోనే గ్రామీణ ప్రాంతంలో మరో బ్రాంచ్ ఏర్పాటు చేశామని వారు తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రముఖను వివిధ గ్రామాల సర్పంచ్ లను డాక్టర్ రాజేంద్రప్రసాద్ కీర్తన దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రొద్ద బాపు, సర్పంచ్ లు కొండవేన దివ్య సుధాకర్, పల్లె ప్రతిమా పివి రావు, రేండ్ల శారద కుమారస్వామి, పుల్లెల భాగ్య లక్షి ్మ కొమురయ్య, ఇల్లందుల సంజీవ్, వీరగోని రమాదేవి శ్రీనివాస్, రంగు సత్యనారాయణ గౌడ్, తీగల సమ్మయ్య, కండె పోషం, అంబీరు శ్రీనివాస్, బూరుగు రాజుగౌడ్ , సయ్యద్ ఇక్బాల్ ,వార్డు సభ్యులు తన్నీరు ప్రదీప్, మాజీ వార్డు సభ్యులు బొంగురాల,పాలేటి రవి తదితరులు పాల్గొన్నారు.

# అడవి సోమన్ పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మంథని ప్రభాతవార్త:



మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ రైతులు, హామలీలతో కలిసి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసి ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అగ్ని ప్రమాదంతో రైతులకు తీవ్ర నష్టం

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండల కేంద్రంలో శనివారం రోజున జరిగిన అగ్ని ప్రమాదం వలన తీవ్రంగా నష్టం జరిగినట్లు రైతులు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నుండి పడిన విద్యుత్ మిరుగుల వలన ప్రమాదం జరిగినట్టు అంచనా వేశారు. ఈఅగ్ని ప్రమాదలో మోటార్ పట్టా కాలి బావిలో పడిపోయింది. దానికి కనెక్షన్ పైపులు,గడ్డివాము కాలిపోయింది, కంకుల మిషన్, 20 స్ప్రింక్లర్ పైపులు, బోర్ పైప్, ట్రాన్స్ఫార్మర్ నుండి వచ్చే సర్వీస్ వైర్ తో సహ కాలిపోయింది. దాదాపు లక్ష రూపాయల వరకు ఆస్థి నష్టం జరిగినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.చుట్టుపక్కల గల దాదాపు 15 ఎకరాల వరకు ఇట్టి మంటలు వ్యాపించినట్లు బాధిత రైతులు పెనుకుల సదానందం, పెనుకుల తిరుపతి తెలిపారు. మంటలు ఆర్పటానికి ఫైర్ ఇంజన్ వచ్చినప్పటికి అప్పటికే నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. ప్రమాదం పై జరిగిన తీరుపై అధికారులు విచారణ చేసి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# తానంచర్లలో ఘనంగా వివాహ వేడుక

మరిపెడ,మే 3;(ప్రభాత వార్త);

మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దిగజర్ల ముఖేష్ సోదరుడు దిగజర్ల గణేష్ హరిచందన వివాహ వేడుక ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యురాలు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత, డోర్నకల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు డి.ఎస్. రెడ్యా నాయక్, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుడిపూడి నవీన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అలాగే సీనియర్ కాంట్రాక్టర్ రామడుగు అచ్యుత రావు, మరిపెడ మండలం మాజీ జెడ్పిటిసి శారద రవీందర్ నాయక్, దిగజర్ల శ్రీనివాస్ (పేపర్), మరిపెడ కౌన్సిలర్లు మహిపాల్ రెడ్డి, బోడ భాస్కర్, నాయకులు రెడ్యా, గందసిరి కృష్ణ, రాంపల్లి రవి తదితరులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధితున్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి



రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొన్నం సత్యనారాయణ గౌడ్ కాలు ప్యాచర్ కాగా తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ పరామర్శించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఆయన వెంట బుధవారం పేట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ ఉపసర్పంచ్ బుద్ధార్థి విజయ పాల్గొన్నారు.

# మల్లేపల్లికి నిధుల కేటాయింపు పట్ల కృతజ్ఞతలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మల్లెపల్లి గ్రామ అభివృద్ధిలో భాగంగా సి ఆర్ ఆర్ ఎస్ సి కాంపోనెంట్ కింద మల్లేపల్లి గ్రామానికి రూ.10లక్షల నిధులు మంజూరు చేసినందుకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు కు మల్లెపల్లి సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. మల్లెపల్లి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణం కోసం మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ చూపి నిధులు కేటాయించడం పట్ల గ్రామ ప్రజల తరుపున అయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రధాన రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో మంథని పెద్దపల్లి ప్రధాన




రహదారి పై ఆదివారం ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో అలాగే కమాన్పూర్ ఎక్స్ రోడ్ వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాల తనిఖీలో భాగంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా, ఓవర్ లోడ్‌తో తరలి వెళ్తున్న వాహనాలు ఆపి తనిఖీలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, అట్లా వాహనాలు నడిపే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. పలు వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో జరిమానా విధించారు. చలానాలు పెండింగ్ ఉన్న వాహనదారులతో ఆన్‌లైన్ ద్వారా బకాయిలు చెల్లించేలా చూశారు. ఈ వాహనాల తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలికాలం ...ఆస్తి వివాదం..

- -ఆస్తిపై ఉన్న మమకారం...! చనిపోయిన వారిపై జాలి లేకపోవడం శోచనీయం
- -మృతురాలిని ఇంట్లోనే పూడ్చిపెడతామంటున్న కుటుంబీకులు
- -సభ్య సమాజం తలదించుకునే అమానుష ఘటన





జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో ని వంజరి వాడలో అమానుష మైన ఘటన చోటుచేసుకుంది.. మాధురి అనే వివాహిత మహిళ మృతి చెందింది.. అయితే ఆమెకు ఒక కుమారుడు ఉన్నాడు.. ఆ బాలునికి ఎలాంటి ఆస్తి ఇవ్వను అని తన కూతుర్లకు ఆస్తి ఇస్తా అని మాదిరి అత్త తేల్చి చెప్పడంతో వివాదం మొదలైంది.. మృతురాలి కుమారునికి ఆస్తి ఇవ్వని పక్షంలో మాధురి మృతదేహాన్ని ఇంట్లోనే పూర్తి పెడతామని కుల సభ్యులు నిర్ణయానికి వచ్చారు..వివరాల్లోకి వెళితే ఆ కుటుంబంలో మొదటి నుండి కలహాల కాపురం .. ఈ క్రమంలోగత మూడు సంవత్సరాల క్రితం బాలుని యొక్క తండ్రి రాజు మరణించగా ఈరోజు ఆ బాలుని తల్లి అయినా మాధురి అనారోగ్యం పాలై మృతి చెందింది.. ఇదిలా ఉండగా తల్లిదండ్రిని కోల్పోయి అనాథ అయిన ఆ బాలునికి ఆస్తి ఇవ్వాలని కుల సంఘ సభ్యులు బాలుని నానమ్మ ను ఒప్పించే ప్రయత్నం చేయగా అందుకు ఆమె ససేమిరా అంటుంది.. ఆస్తిలో చిల్లిగవ్వ కూడా బాలునికి ఇచ్చేది లేదంటూ ఆడ బిడ్డలకు ఇస్తానని తెల్చి చెప్పింది.. దీంతో కుల సంఘ సభ్యులంతా ఏకమై బాబుకు న్యాయం చేయాలని లేనియెడల బాలుని తల్లి మృతదేహం ఇంట్లోనే పూడ్చి పెడతామని భీష్మించు కూర్చున్నారు.. అందుకు సంబంధించి ఇంట్లో గొయ్యి కూడా తవ్వారు.. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పి ప్రయత్నం చేస్తున్నారు..

# ధర్మపురి వార్త

## ఉచిత టీజీ టెట్ శిక్షణ తరగతులు ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త:



దామెర జయలక్ష్మి ౖ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో బిజెపి రాష్ట్ర నాయకులు దామెర రాం సుధాకర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం ధర్మపురి పట్టణంలో ఉచిత టీజీ టెట్ శిక్షణ తరగతులను ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు సహకారం అందించాలనే ఉద్దేశంతో రాం సుధాకర్ రావు ఇట్టి శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారని అన్నారు.అలాగే స్టడీ మెటీరియల్ సైతం అందించడం జరుగుతుందని, ఇట్టి శిక్షణా తరగతులను నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తవ్వకాల అనుమతులపై జిల్లా యంత్రాంగం శ్వేతపత్రమివ్వాలి

- ఏ ప్రాతిపధికన చెరువులను ఎంపికచేశారు
- ఎంతమట్టిని తవ్వేందుకు అనుమతులిచ్చారు
- అధికారుల నివేధికలను బహిర్గతం చేయాలి
- బిజెపి రాష్ట్రనేత గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో చెరువు మట్టి, ఇసుక తవ్వకాలపై జిల్లా అధికార యంత్రాంగం శ్వేతపత్రం విడుదల చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక పత్రికాప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని రాయకుంట చెరువు, కొదురుపాక చెరువు, ముత్తారం చెరువుల నుండి మట్టి తవ్వకాలను జరుపుకోవడానికి ఇటుకబట్టీల యాజమాన్యాలకు జిల్లా అధికారులు అనుమతులు ఇవ్వడాన్ని ఆయన తప్పుబట్టారు. ఏ ప్రాతిపధికన ఇటుకబట్టీలకు అనుమతులు మంజూరు చేశారని, ఎంత మట్టిని తవ్వడానికి అనుమతులు ఇచ్చారని సురేష్ రెడ్డి ప్రశ్నించారు. గతములో సైతం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటలవరకు మట్టి తవ్వకాల కొరకు అనుమతులు ఇవ్వడం జరిగిందని అయితే ప్రభుత్వం ఇచ్చిన అనుమతులకు మించి రాఘవాపూర్, కొత్తపల్లి చెరువుల నుండి భారీ ఎత్తున చెరువు మట్టిని ఇటుకబట్టీ యజమానులు తరలించుకుపోయారని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి పెద్ద నష్టం వాటిల్లిందని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు కనుసన్నుల్లోనే అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఆయన, వారి ఒత్తిడి మేరకే అధికారులు అనుమతులు మంజూరు చేస్తున్నారని మండిపడ్డారు. సంబంధిత అధికారులు మట్టి తవ్వకాలపై కఠినంగా వ్యవహరించకుండా, వాహనాల ఫోటోలు తీయడం వల్ల ప్రయోజనం ఏంటని నిలదీశారు. ఎంపికచేసిన మూడు చెరువుల్లో మట్టి తవ్వకాలు జరపడం కొరకు సంబంధిత అధికారులు ఇచ్చిన నివేధికలను బహిర్గతం చేయాలని, చెరువుల్లో పేరుకున్న పూడిక లెక్కలు తేల్చాలని, అనుమతులు ఇవ్వడానికి విధించిన నిబందనలు ప్రజలకు తెలియజేయాలని కోరారు. మట్టి తవ్వకాల పర్యవేక్షణ బాద్యతలు ఏ శాఖాధికారికి ఇచ్చారో తెలపాలన్నారు. హడావుడిగా ఇటుకబట్టీలకు అనుమతులు మజూరు చేయడం వల్ల ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయని, వాటిని నివృత్తి చేయాల్సిన బాద్యత జిల్లా అధికారులపై ఉందని ఘాటుగా స్పందించారు. హరిత ట్రిబ్యూనల్ కోర్టులో మానేరు ఇసుకపై వాదనలు జరుగుతున్నప్పటికీ కరింనగర్ వైపు అనుమతులు ఇవ్వడమేంటన్నారు. అధికారుల తీరు అనుమానస్పధంగా ఉందని, మట్టి, ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లయితే మరోమారు ప్రజాపోరాటాలకు తెరతీయవలసి వస్తుందని సురేష్ రెడ్డి హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్ ప్రభాత వార్త :



సారంగాపూర్ మండలం లో పెంబట్ల గ్రామానికి చెందిన బింగీ మానస రాజేందర్,పోతారం గ్రామ గణేష్ పల్లి కి చెందిన దండ్ల భూమక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయి గృహ ప్రవేశ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించి చీర కానుకగా అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా నని అన్నారు జగిత్యాల నియోజకర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కాగా 2400 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి.నియోజకవర్గం లో అత్యధిక ఇళ్లు రేచపల్లి కి 106 మంజూరు కాగా బీర్పూర్ కు 104 ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు ప్రతి గ్రామానికి 30 నుండి 50 వరకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి అని అన్నారు పేదల ఎన్నో ఎండ్ల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరడం ఆనందంగా ఉందన్నారు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయిస్తున్నారు అని అన్నారు ,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేదల ఇంటి కోసం నిధులు సేకరణ కు కృషి చేస్తున్నారు అని అన్నారు.రాబోయే రోజుల్లో అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య,ఎంపీడీఓ సలీం,నాయకులు కోల శ్రీనివాస్,మల్లారెడ్డి ,మండల సర్పంచులు,ఉప సర్పంచులు,మండల గ్రామ నాయకులు,వార్డు సభ్యులు,గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి రిసెప్షన్ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాల మహానాడు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మద్దెల నారాయణ గారి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలు జగిత్యాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాల మహానాడు జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ మద్దెల నారాయణ సమాజ సేవలో ముందుండి పనిచేస్తూ మాల మహానాడు ఆఫ్ ఇండియా సంస్థను బలోపేతం చేస్తున్నారని కొనియాడారు. వారి కుటుంబంలో జరిగిన ఈ శుభకార్యానికి హాజరుకావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఐశ్వర్యాలతో నిండాలని ఆకాంక్షించారు. సమాజంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు ఇలాంటి కుటుంబ విలువలు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు మరియు మాల మహానాడు జిల్లా నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ రిసెప్షన్ వేడుక సంతోషకర వాతావరణంలో జరిగింది.మాల మహానాడు జిల్లా ముఖ్య నాయకులు, కంటే అంజయ్య, కడమండ కమలాకర్, రాజు, బొల్లం ప్రభాకర్, కాయితీ శ్రీనివాస్, గిద్దె శంకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన సుదీక్షకు సత్కారం

బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :

జిల్లెల సిద్దారెడ్డి మనుమరాలు సుదీక్షకు పదవ తరగతిలో రాష్ట్రస్థాయిలో పదిలోపు ర్యాంకు సాధించి 591మార్కులతో ప్రతిభ కనబర్చింది. ఈ సందర్భంగా మండల నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, వేముల బాలరాజు, నర్ర కరుణాకర్‌రెడ్డి ఆ అమ్మాయిని ఆశీర్వదించి శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి తాతకు తగ్గ మనవరాలుగా పేరు తెచ్చినందుకు అభినందించారు. పై చదువులలో రాణించి మండలానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఎక్కడ చదివిన ఎంతఎత్తు ఎదిగిన కన్న ఊరును మరవద్దని గుర్తు చేశారు. ఉన్నత శిఖరాలకు ఎదిగినప్పుడు గ్రామాభివృద్ధికి, ప్రజలకు తోచిన సహాయం చేయడానికి ఎప్పుడూ ముందు ఉండాలని కోరారు.



# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం భ్రష్టు పట్టింది

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి
- తెలంగాణలో పరిపాలన పడకేసింది
- హిందూ వ్యతిరేక ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు
- సిరిసిల్ల బీజేపీ మీడియా సమావేశంలో ఘాటు విమర్శలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పూర్తిగా భ్రష్టు పట్టిందని, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. పరిపాలన సాగుతుందా? అని ఆర్మూర్ ఎమ్మెల్యే శ్రీ పైడి రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, పరిపాలన పడకేసిందని ఎద్దేవా చేశారుపార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ, ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేసిందని రాకేష్ రెడ్డి మండిపడ్డారు. "సామాన్య మహిళలకు రిజర్వేషన్లు రావొద్దు కానీ, వారి కుటుంబ సభ్యులు మాత్రం రాజకీయాల్లోకి రావాలా?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తోందని, ఇదే ఆ పార్టీ నిజ స్వరూపమని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తోందని, కాషాయం అన్నా, శివాజీ విగ్రహాలన్నా ఈ ప్రభుత్వానికి భయం పుడుతోందని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ అహంకార పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ అవినీతి పాలనకు పెద్ద తేడా లేదని, ఈ రెండు పార్టీలు ఒకటేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రస్తుతం ఖిపర్సంటేజ్‌ఖిల ప్రభుత్వంగా మారిందని, బెంగాల్ తరహా రాజకీయ సంస్కృతి ఇక్కడ కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.అండమాన్ అడవుల విషయంలో రాహుల్ గాంధీ విష ప్రచారం చేస్తున్నారని, దేశాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే 19 రాష్ట్రాల్లో కుప్పకూలిన కాంగ్రెస్, త్వరలోనే తెలంగాణలోనూ అదే గతి పడుతుందని, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీ అధికారంలోకి రావాలని, మే 10న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు తెలంగాణ గడ్డపై అడుగుపెట్టగానే రాష్ట్ర రాజకీయ దిశ మారుతుందని రాకేష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు జిల్లా నుండి కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రావు, జిల్లా ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి శంకుస్థాపన

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలం జీలకుంట గ్రామంలో ఆదివారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సుదర్శన యాగాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకొని, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వంగల రాజిరెడ్డి మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి ఆధ్యాత్మిక కేంద్రాలు కీలకమని అన్నారు దేవాలయం నిర్మాణం ద్వారా గ్రామంలో ఐక్యత పెరిగి, సాంస్కృతిక విలువలు మరింత బలపడతాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ దేవాలయాన్ని మరింత విస్తృతంగా అభివృద్ధి చేసి భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, దేవాలయాలు ప్రజల ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రబిందువులని అన్నారు ఇటువంటి శంకుస్థాపన కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి తోడ్పడతాయని, ప్రజల ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పాలకవర్గం, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గంలో సి సి రోడ్లు డ్రైన్ల అభివృద్ధికి రూ.15 కోట్ల నిధులు విడుదల

◆ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గం లోని పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని మండలాలకు సి ఆర్ ఆర్ ఎస్ సి కాంపోనెంట్ క్రింద రూ. 15 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వీటిలో రూ. 8 కోట్లు భూపాలపల్లి జిల్లా పరిధిలోని మండలాలకు రూ.7 కోట్లు పెద్దపెల్లి జిల్లా పరిధిలోని మండలాలకు కేటాయించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా మంథని మండలానికి రూ. 3.30కోట్లు మంజూరు కాగా వాటిలో అడవిసోమన్ పల్లి కి రూ.10 లక్షలు, అక్కేపల్లి కి రూ.5 లక్షలు, ఆరెందకు రూ.5 లక్షలు,బెస్తపల్లి కి రూ.5 లక్షలు,భట్టుపల్లి కి రూ.5 లక్షలు,బిట్టుపల్లి కి రూ.5 లక్షలు, చిల్లపల్లి కి రూ.10 లక్షలు, చిన్నఓదాల కు రూ.5 లక్షలు, దుబ్బపల్లి కి రూ.5 లక్షలు, ఎక్లాస్ పూర్ కు రూ.25 లక్షలు,గద్దలపల్లికి రూ.10 లక్షలు, గాజులపల్లికి రూ.10 లక్షలు, గోపాల్ పూర్ కు రూ.5 లక్షలు, గుమ్నూర్ కు రూ.15 లక్షలు, గుంజపడుగు కు రూ.30 లక్షలు,కాకర్లపల్లికి రూ.10 లక్షలు, కన్నాలకు రూ.10 లక్షలు,ఖానాపూర్కు 10 లక్షలు, ఖాన్సాయిపేట కు రూ.5 లక్షలు,లక్కేపూర్ కు 35 లక్షలు,మైదుపల్లి కి రూ.5 లక్షలు, మల్లారం కు రూ.10 లక్షలు,మల్లేపల్లికి 10 లక్షలు, నాగారం కు 10 లక్షలు, నగరంపల్లికి రూ.5 లక్షలు, నాగేపల్లి కి రూ.10 లక్షలు, పోతారం కు 10 లక్షలు, పుట్టపాక కు రూ.5 లక్షలు,సిరిపురం కు రూ.5 లక్షలు, సూరయ్యపల్లి కి రూ.10 లక్షలు,తోటగోపయ్యపల్లి కి రూ.5 లక్షలు, ఉప్పట్లకు రూ.10 లక్షలు,వెంకటాపూర్‌కు రూ.5 లక్షలు,విలోచవరం కు రూ.10 లక్షలు కేటాయించారు. కాగా మంథని నియోజకవర్గం పెద్దపల్లి, జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి మరియు కాటారం, మహాముత్తారం, మహదేవ్ పూర్, మల్హర్ రావు, పలిమెల మండలాలకు సి సి రోడ్ల అభివృద్ధి కి రూ.15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కేంద్రాల్లో

# ప్రజావాణికి స్వస్తి

**-నేటి నుండి డివిజన్ కేంద్రాల్లో ప్రజావాణి**

చందుర్తి / ప్రభాతవార్త:

గత కొద్ది సంవత్సరాల నుండి మండల కేంద్రాల్లో జరుగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు స్వస్తి పలికారు, మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి అట్టి దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులకు అప్పగించడం జరిగింది, దీంతో మండల కేంద్రాల్లో ప్రజావాణికి స్పందన రాకపోవడంతో పాటు, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనుంది, వివిధ మండలాలకు చెందినవారు ఇకనుండి తమ దరఖాస్తులను రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఇవ్వవలసి ఉంటుంది.

# దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

- ❖కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతుంది
- ❖రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో నిరక్ష్యం
- ❖ధాన్యం సంచులు లేక వరి ధాన్యం మక్కలు సెంటర్లలోనే
- ❖వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జండా ఎగరవేస్తాం
- ❖పధాని మోడీ బహిరంగ సభ విజయవంతం చేయాలి
- ❖నిర్మల్ ఎమ్మెల్యే శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

దేశ అభివృద్ధి సాధ్యమని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి జెండా ఎగురవేస్తామని నిర్మల్ ఎమ్మెల్యే శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు సురేందర్ రెడ్డి గారు అనుఫ్ రావు, భోగ శ్రావణి , అరుణ తో కలిసివిలేకరుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూఈనెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో భారత ప్రధాని నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభ సందర్భంగ సన్నాహ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బిజెపి రైతాంగ సంక్షేమం కోసం పనిచేస్తుందని దేశ అభివృద్ధి ధ్యేయంగా ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాలలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని రైతులు పండించిన పంటలకు వరి ధాన్యం మొక్కలు కొనుగోలు చేయడంలో విఫ్లమైందని గన్ని సంచులు లేక కొనుగోలు సెంటర్లలో రైతులు రోజుల తరబడి వేచి చూస్తున్నారని పేర్కొన్నారు వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం చేపడుతుందని పేర్కొన్నారు కాంగ్రెస్కు టిఆర్ఎస్కు ప్రజలు బుద్ధి చెబుతారని బిజెపిని ఆదరిస్తారని పేర్కొన్నారు హైదరాబాదులో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పేర్కొన్నారుఈరోజు కార్యక్రమంలో కార్యదర్శిలు వద్దేపల్లి శ్రీనివాస్ నాలువాల తిరుపతి పుప్పాల శ్రీనివాస్,సుంకేటి దశరథ్ రెడ్డి భూమి రమణ, నిజం భక్తి దివాకర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

